
నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
సూర్య
www.suryaa.com
శుక్రవారం 3-1-2025 పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



# 56 గ్రామసభల నిర్వహణకు ఏర్పాట్లు

**అరకులోయ, జనవరి 2, మేజర్‌న్యూస్:**

అరకులోయ మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీ లలో గ్రామ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్టు స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు తెలిపారు.స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో తనను కలిసిన విలేకరులతో ఆయన గురువారం మాట్లాడుతూ ఈ నెల 3, 4వ తేదీల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వరుసగా రెండు రోజుల పాటు నిర్వహించే గ్రామ సభల ద్వారా పెసా కమిటీ లకు ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. హేబిటేషన్ల ప్రాతి పదికన గ్రామసభలు జరుగుతాయని, ఈ సభలలో పాల్గొనే ఓటర్లు పెసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులను ఎన్నుకుంటారని ఆయన తెలిపారు. గ్రామసభలలో పెసా కమిటీ ఎన్నికలు నిర్వహిస్తున్న విషయంపై గ్రామ సచివాలయ ఉద్యోగుల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు ఎంపీడీవో లవరాజు చెప్పారు.

# విశాఖ మెట్రో ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు సమీక్ష

## 2017 మెట్రో పాలసీ అధారంగా ఫండింగ్ మోడల్స్‌పై చర్చ

## 'మహా' విశాఖలో డబుల్ డెక్కర్ విధానంలో 25 కి.మీ మేర మెట్రో నిర్మాణం



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్**

విశాఖ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్‌పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు

**'మహా' విశాఖలో డబుల్ డెక్కర్**

విశాఖలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరితగతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో నగరంలో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్ధేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్థన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీ గ్రామసభకు అధికారుల డుమ్మా..

## శివనగర్ కాలనీ అభివృద్ధికి 50 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు - శాసన సభ్యులు రమణమూర్తి సహకారంతో శివనగర్ కాలనీ అభివృద్ధి : ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు



**నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్**

నరసన్నపేట మేజర్ పంచాయితీ గ్రామ సభను గురువారం ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు అధ్యక్షతన నిర్వహించారు. గ్రామపంచాయతీ గ్రామపంచాయతీ ఆదాయ, వ్యయాలను గ్రామసభకు వివరించిన గ్రామపంచాయతీ సిబ్బంది, రాబోయే కాలంలో గ్రామపంచాయతీ ద్వారా నిర్వహించే పలు అభివృద్ధి పనుల నిర్వహణలో గ్రామసభ సలహాలను స్వీకరించారు. సభకు హాజరైన వార్డు సభ్యులు గ్రామసభ ఏర్పాటుపై ప్రజలకు సమా చారం అందించ లేదని, గ్రామసభ నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం తప్ప నిసరిగా ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రసంగించిన కూటమి నాయకు లు జామి వెంకట్రావు అంగన్వాడీల ద్వారా సప్లై చేయబడుతున్న కోడిగుడ్లు కాలం చెల్లినవి వస్తున్నాయని, చిన్న ప్రమాణా లతో వస్తున్నాయని వాటిపై అధికారులు చర్యతే పట్టాలని సూచించా రు.

మిగతా 2లో

# విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జనవరి 2, మేజర్‌న్యూస్**



అంగన్వాడి కేంద్రాలను ఆయా సిడిపివోలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే వారిపై కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఐసిడిఎస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల పనితీరు గురించి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శాంతి శ్రీ, సంబంధిత సీడీపీఓలతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ అంగన్వాడి కేంద్రాలకు సకాలంలో పాలు, గుడ్లు పంపిణీ జరగాలని, ముఖ్యంగా గర్భిణీలు, పిల్లలలో పోషకాహార లోపం లేకుండా చూడాలని, అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్లు తాగినీటి సౌకర్యాలు కల్పించా లని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరుగు దొడ్లు, తాగునీటి సౌకర్యాల పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ విషయంలో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారుల సమన్వ యం చేసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్య టనలు తప్పనిసరిగా చేపట్టాలని, ఈ విషయంలో వెనకబడ్డ సిడిపిఓలు పనితీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టడానికి గ్రామ స్థాయి, మండల స్థాయిలలో నిర్వహించబోయే సమావేశాలు అవగాహన కార్యక్రమాల ప్రణాళికను సిద్ధం చేసి తనకు సమర్పించాలని, కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన సాక్ష్యం అంగన్వాడి కేంద్రాలలో ఇంకుడు గుంతలు, ఇతర సామాగ్రి పంపిణీ పనులను వెంటనే పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజూ సిడిపిఓ, సూపర్వై జర్లు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించి నిర్లక్ష్యంగా ఉన్న కేంద్రాల కార్యకర్తల మీద చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది అంకితభావం, చిత్తశుద్ధితో ప్రజలకు సేవలు అందించాల ని ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. టి.హెచ్.ఆర్ నూరు శాతం లబ్ధిదారుడికికి అందేటట్టుగా చూడాలని, మాతా, శిశు మరణాల నియంత్రణ దిశగా పని చేయాలన్నారు.





*నేవీ ఆపరేషనల్ డెమానిస్ట్రేషన్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన డ్రోన్ షో, లేజర్ షో ఆకట్టుకుంది. వివిధ అకృతులతో అలరించిన డ్రోన్ షో జరిగింది. నేవీ ఆపరేషనల్ డెమానిస్ట్రేషన్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ లో ప్రత్యేక ఆకర్షణ గా డ్రోన్ షో, లేజర్ షో నిలిచింది . దీనితోపాటు బాణాసంచా వెలుగులు చూపలని ఎంతో ఆకట్టుకున్నాయి. విశాఖ వాసులకు డ్రోన్ షో , లేజర్ షో కనువిందు చేసింది. (మేజర్‌న్యూస్-విశాఖపట్నం)*

# రవాణాలో విశాఖ పోర్టు రికార్డ్



**విశాఖపట్నం, జనవరి 2, మేజర్‌న్యూస్**

ఏపీలో విశాఖ పోర్టు ఏర్పాటైన 9 దశాబ్దాల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం సరకు రవాణాలో రికార్డ్ సృష్టించింది. డిసెంబర్ తో ముగిసిన మూడో త్రైమాసికానికి రూ.60.28%వీ% టన్నుల సరకు రవాణా జరిగింది. పోర్టులో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక పరికరాల వల్లే ఇది సాధ్యమైంది. మరింత మెకనైజేషన్ కోసం టెర్మినళ్ల ఆధునికీకరణ, రహదారుల విస్తరణ, అంతర్గత ఫ్లైఓవర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పోర్టు ఛైర్మన్ అంగముత్తు వెల్లడించారు.

# రోల్ మోడల్‌గా భీమిలి అభివృద్ధి

## త్వరితగతిన రోడ్ల విస్తరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి -పక్క ప్రణాళిక ప్రకారం వెళ్లకపోతే మురికివాడలు పెరిగిపోతాయి ఫ జీవీఎంసీ సమీక్షలో ఎమ్మెల్యే గంటా

**భీమిలి, జనవరి 2, మేజర్‌న్యూస్**

అభివృద్ధిలో భీమిలిని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోనల్ ఆఫీస్ లో గురువారం జరిగిన జీవీఎంసీ సమీక్షలో ఆయన మాట్లాడుతూ భీమిలి మెయిన్ రోడ్డు, బీచ్ రోడ్డు, నరసింహస్వామి ఆలయం రోడ్డు, తగరపువలస రోడ్ల విస్తరణ అనివార్యమని, సాధ్యమైనంత త్వరగా ఈ పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు. తాత్కాలికంగా కొంతమంది ఇబ్బంది పడినా భీమిలి ప్రాంతమంతా అభివృద్ధి చెందడానికి విస్తరణ తప్పదని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ 100 అడుగులు, 80 అడుగుల వెడల్పున రెండు, మూడు ఆప్షన్ లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వీలైనంత తక్కువమంది ఈ విస్తరణ వల్ల నష్టపోయేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆనందపురం, భీమిలి రూరల్ మండలాలను నగరంలోని భాగంగానే చూస్తున్నారని, గ్రామీణ ప్రాంతమైన పద్మనాభం మండలం ప్రజలు కూడా జీవీఎంసీలో కలవడానికి మొగ్గు చూపించారని తెలిపారు. జీవీఎంసీలో విలీనమైతే ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. పనులు కోల్పోతామని, పన్నుల భారం పెరుగుతుందని ఆందోళన ఆయా మండలాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇప్పుడు చెల్లిస్తున్న పన్నులనే విలీనమైన పదేళ్ల వరకు కొనసాగేలా ప్రతిపాదిస్తామని గంటా ప్రకటించారు. హైదారాబాద్ లోని మాదాపూర్, గచ్చిబౌలి లాంటి భీమిలి, మధురవాడ ప్రాంతాలను పక్కా ప్రణాళిక ప్రకారం అభివృద్ధి


మిగతా 2లో



# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి, జనవరి 2, మేజర్‌న్యూస్**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా అదికారులతో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడు తూ జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అచ్చుతాపురం, నక్కపల్లిలలో శంఖుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో నిర్వహించే బహిరంగసభ నుండి వర్చువల్ గాని నిర్వహిస్తారని, ఇక్కడి ప్రజలతో ముఖాముఖి సంభాషి స్తార ని తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం విజయ వంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అచ్చుతాపురంలో అనకాపల్లి, రెవిన్యూడివిజినల్ అదికారి షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ లకు వర్చువల్ ఏర్పాట్లు బాద్యతలు అప్పగించారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అదికారులకు అప్పగించి, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని తెలిపారు.

# మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జన్మదినోత్సవానికి పలు ఏర్పాట్లు



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 2, మేజర్‌న్యూస్

మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు ఈనెల నాలుగో తేదీ శనివారం అనకాపల్లి నియోజకవర్గంలో నిర్వహించేందుకు జనసేన కూటమి నాయకులు సమాయత్తమవుతున్నారు వీటిలో భాగంగా గురువారం అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో కె ఆర్ కె కప్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించటానికి ఏర్పాట్లు చేయగా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమరశెట్టి రాంకీ ముందుగా టాస్ వేసి అనంతరం కాసేపు బ్యాటింగ్ చేశారు.వచ్చిన టీమ్ క్రీడాకారులకు అభినందనలు తెలియజేసి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు కొణతాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంపతిపురంలో రూ.1.96 కోట్ల

# రోడ్డు పనులు ప్రారంభం

### కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన సర్పంచ్ నాగమణి



అనకాపల్లి, జనవరి 2, మేజర్ న్యూస్:

మండలంలోని సంపతిపురం పంచాయతీలో అనకాపల్లి శాసనసభ సభ్యులు కొణతాల రామకృష్ణ ఆశీస్సులు, కృషి, సహకారం, ఆదేశాలుతో రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడుచే, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ డవలప్మెంట్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యన్నారాయణ, అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ తదితరుల సమక్షంలో శంకుస్థాపన జరిగిన సంపతిపురం నుండి కశింకోట వరకు సుమారు 1.96 (కోటి తొంబై ఆరు లక్షల రూపాయలు) రోడ్డు యర్త్ వర్క్ పనులను గురువారం గ్రామ సర్పంచ్ నంబారు నాగమణి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపి నాయకులు నాంబారు శ్రీనివాసరావు, ఎంపీటీసీ కడిమి గణేష్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సదరం సర్టిఫికెట్స్ తనిఖీ



అనకాపల్లి ప్రతినిధి, జనవరి 2, మేజర్ న్యూస్:

జిల్లాలో సదరం సర్టిఫికెట్స్ తనిఖీకి షెడ్యూలు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను మొదటిదశలో పరిశీలించడం జరుగుతుందని, సదరం సర్టిఫికెట్స్ ద్వారా అనేక మంది అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లుగా ఆరోపణలు నేపద్యంలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్ లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జిల్లా అదికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రోజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణీ, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డా. పి. రవికుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి ఇతర అదికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దు

సారవకోట, జనవరి 2, మేజర్ న్యూస్

బుడితి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులతో సంకల్పం కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట సిఐ జె శ్రీనివాసులు విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కల్పించి మత్తు పదార్థాలపై ఆరోగ్యం ఎలా చెడిపోతుందో దీని వలన కలిగిన ఇతర నష్టాలు పై భవిష్యత్తుపై వివరించారు ఈ కార్యక్రమంలో సారవకోట ఎస్సై అనిల్ కుమార్ హెచ్ఎం రవి హెచ్ సి సింహాచలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# మేజర్ పంచాయతీ గ్రామసభకు అధికారుల డుమ్మా..

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించే గ్రామ సభలకు అన్ని శాఖల ఉద్యోగు లు తప్పనిసరిగా హాజరయ్యే టట్టు అధికారుల చర్యలు తీసుకోవాలని, కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని అందరికీ ఆమోదయోగ్యమైన పనులు నిర్వహించాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారి బొడ్డేపల్లి మధుసూదన రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ శివనగర్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు, అభివృద్ధిపరిచేందుకు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి 50 లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ సహకారంతో మంజూరు చేయించారని, శివనగర్ కాలనీ అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని అన్నారు. గ్రామ సభకు గ్రామస్థాయి అధికారులు హాజరు కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రజలకు జవాబిదారితనముగా వ్యవహరించవలసిన అధికారులు నిర్లక్ష్యంతో హాజరు కాకపోవడం తప్పు పట్టారు. రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీస్, ఎన్ఆర్ఈజీఎస్, శాఖల నుండి గ్రామ సభకు అధికారులు, వారి ప్రతినిధులు హాజరు కాలేదు. రేషన్ డీలర్లు, రేషన్ పంపిణీ సిబ్బంది గ్రామ సభకు హాజరు కాకపోవడం పై సభ్యులు, ఉప సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన శాఖల అధికారులు సంబంధిత సిబ్బంది గ్రామసభను నిర్లక్ష్యంగా చూస్తున్నారనే భావన ప్రజల్లో ఉందని, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేటట్టు ఈ. ఓ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో పీ. ద్రాక్షాయిని, వార్డు సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్‌గా భీమిలి అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



చేయకపోతే మురికివాడలు పెరిగిపోయే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. తాగునీరు తక్కువ సమయమిస్తున్నారని, వీధి లైట్లు వెలగడం లేదని, ఓపెన్ డ్రెయిన్స్ ఉన్నాయని ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కె.నగరంపాలెంలో కోటి రూపాయలతో నిర్మించిన కళ్యాణమండపం రూ.10 లక్షలతో ఫినిషింగ్ పనులు పూర్తి చేస్తే అందుబాటులోకి వస్తుందని, అలాగే చిన మంగమారిపేట అంగన్వాడి భవనం, గంగడిపాలెం కమ్యూనిటీ హాలుకు చెరో రూ.5 లక్షలు వెచ్చిస్తే అవి పూర్తవుతాయని వివరించారు. కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ భీమిలి జోన్ లో తాగునీటి కొరత ఉన్న మాట నిజమేనన్నారు. నరవ – ముడసర్లోవ మీదుగా మధురవాడకు రూ.300 కోట్లతో మంచినీటి పైప్ లైన్ ప్రాజెక్టు పూర్తయితే రాబోయే 20 –30 ఏళ్లలో తాగునీటి సమస్య రాకుండా చూడవచ్చని చెప్పారు. నగరంలో 130 కిలో మీటర్ల అండర్ గ్రౌండ్ కేబుల్ వేస్తే వీధి లైట్ల సమస్య తీరుతుందన్నారు. జీవీఎంసీ పరిధిలో రూ.170 కోట్ల విలువైన పనులు మంజూరు చేయగా, భీమిలి నియోజకవర్గానికి రూ.30 కోట్ల వరకూ కేటాయించినట్టు వివరించారు. జోనల్ కమిషనర్లు పి.ప్రేమ ప్రసన్న వాణి, ఫణి రామ్, కె.హేమవతి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, పి.వి. నరసింహం, పిల్లా మంగమ్మ, మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కె.రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన బీచ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే, కమిషనర్



భీమిలి, జనవరి 2, మేజర్‌న్యూస్

ఇటీవల వర్షాలకు కోతకు గురైన భీమిలి బీచ్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ గురువారం సందర్శించారు. కోతను నివారించడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించారు.

## వైజాగ్ డిజైనర్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ

### ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో నిరాడంబరంగా కార్యక్రమం..




విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

వైజాగ్ డిజైనర్స్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ప్రియదర్శిని వృద్ధాశ్రమం లో బుధవారం నిరాడంబరంగా జరిగింది. నగరంలోని వివిధ పత్రికలు, సంస్థల్లో పని చేస్తున్న డిజైనర్స్ ఏర్పాటు చేసుకున్న అసోసియేషన్ లోగోను సీనియర్ జర్నలిస్ట్, ఆర్కే మీడియా అధినేత బి. రవికాంత్ ఆవిష్కరించారు.అనంతరం ప్రియదర్శిని వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.రవికాంత్ మాట్లాడుతూ డిజైనర్స్ అందరూ ఐకమత్యంతో అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.. అందరూ మెచ్చిన విధంగా డిజైన్లు రూపొందించే డిజైనర్ల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. చిన్న, పెద్ద పత్రికలలో పనిచేసేవారితో పాటు వివిధ సంస్థల డిజైనర్ల%శీ%దరూ ఐకమత్యం తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ కాసుల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్స్ సీహెచ్ గోవిందరాజులు, యెన్ గణేష్, సెక్రటరీ అశోక్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు ప్రదీప్, సురేష్, కార్యవర్గ సభ్యులు కర్రి కళ్యాణ్, టెక్నికల్ ఇంఛార్జి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన

### త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం

బొబ్బిలి, జనవరి 2, మేజర్‌న్యూస్



గ్రంథాలయం భవన నిర్మాణ పనులు ను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) అధికారులు ను ఆదేశించారు.ఈ మేరకు ఎమ్మెల్యే గురువారం గ్రంధాలయం ను మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి,మ మరియు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారితో కలిసి స్థానిక జండా వీధి వద్ద నిర్మాణ దశలో ఉన్న గ్రంథాలయ పనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పోటీ పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా త్వరితగతిన లైబ్రరీని అందుబాటులోకి తీసుకురావాలని తెలియజేస్తూ ఇంకనూ చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తి చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి ఆదేశించారు.

## ఆరోగ్య విషయాలపై సికిల్ సెల్ ఎనీమియాపై కళా జాతర



కురుపాం, జనవరి 2, మేజర్‌న్యూస్

కురుపాం మండలం మొండెంఖల్లు పీహెచ్సీ ప్రాంతం కురుపాం మండలం జీలుగు మాను గూడ, అధ్వానం గూడ, లంకా జోడు, మూడు గ్రామాలలో రాజమహేంద్రవరానికి చెందిన వి ఎస్ ఆర్ రూరల్ మీడియా చే ఆరోగ్య విషయాలపై కళాజాతర , కళాకారులు రఘురామ్, చిరంజీవి లచేత నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి సౌజన్యంతో మొండెంఖల్లు పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్స్ బి.ప్రజ్ఞ, కె.వి.హర్ష వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాలు జరుగుతున్నది మొండెంఖల్ పిహెచ్సి వైద్య సిబ్బంది వారి నేతృత్వంలో కళాజాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎ. నాగేశ్వరరావు, జె. తిరుపతిరావు, సుజాత, సుప్రియ, జ్యోతి, మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో జన్యుపరంగా వచ్చే సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లక్షణాల కోసం వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం అలాగే దోమల వల్ల ప్రబలుడుతున్న మలేరియా ఫైలేరియా డెంగ్యూ వ్యాధుల కోసం పరిసరాల పరిశుభ్రత కోసం వివాహ వయస్సు మరియు ఇంటి వద్దనే కాన్పుల కోసం ప్రతి ఒక్కరు కూడా ఆహారం తినే ముందు మలవిసర్జన తరువాత చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని ప్రజలకు అర్థమయ్యే రీతిలో అవగాహన మొదలగు అంశాలపై కళాజాతర నిర్వహించారు.

## టూరిజంలో రైల్వే ప్రత్యేక ప్యాకేజీలు

ఆమదాలవలస, జనవరి 2, మేజర్ న్యూస్

టూరిజంలో రైల్వే లో ప్రత్యేక ప్యాకేజీలు కల్పించనున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం మానిటర్ కే. వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.తెలిపారు. జనవరి 24 నుండి 30 వ తేదీ వరకు ఆరు రాత్రులు, ఏడు పగలు సుందరమైన కేరళ నగరంతో పాటు కొచ్చి, డచ్ ప్యాలెస్, సెయింట్ ఫ్రాన్సిస్ చర్చి, సాంటర్ క్రాస్ బాసిలిక,మున్నార్, కొమరం, అలీఫ్, తెక్కడి పెరియర్ వన్యప్రాణులు అభయారణ్యం స్ ప్లస్ ప్లాంటేషన్ తో పాటు త్రివేండ్రంలో శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, అజీమల ఆలయము, కోవలం బీచ్ తదితర సుందరమైన నగరాలు పలు సుందరమైన ఆలయాలు చూపించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఏడు రోజులకు ఒక మనిషికి రూ.64,520, ఇద్దరూ అంతకంటే ఎక్కువైతే తగ్గుతుందని వివరించారు. బయలుదేరు నుండి వచ్చినంత వరకు మొత్తం ఖర్చు టూరిజం శాఖ భరిస్తుందని తెలిపారు. అలాగే మ్యాజికల్ మేఘాలయ ఆరు రాత్రులు, ఏడు పగలు ఫిబ్రవరి 12 నుండి 18 వ తేదీ వరకు పలు పుణ్యక్షేత్రాలు ప్రత్యేక టూరిజం రైలు బయలుదేరుతుందని వివరించారు. మేఘాలయలో గౌహతి లో కామాఖ్య టెంపుల్, బాలాజీ టెంపుల్, చిరపుంజి జలపాతం, గుహలో, ఎలిఫెంటా జలపాతం, లివింగ్ రూట్ బిజీ డాకి సరస్సు, నేషనల్ పార్కు తో పాటు పలు పుణ్యక్షేత్రాలు చూపించబడునని వివరించారు. ఈ ఎయిర్ ప్యాకేజ్ విశాఖపట్నం నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. ఈ ఏడు రోజుల టూర్ కోసం రూ.63, 635 నిర్ణయించడం జరిగిందని, ఇద్దరూ అంతకంటే ఎక్కువమంది అయితే చార్జీలో మినహాయింపు ఉంటుందని వివరించారు. మిగతా వివరాల కోసం చందన్ కుమార్.928103074, 9550166168, 9281495847. నెంబర్లను సంప్రదించాలని చెప్పారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలుపై బ్యాంక్ అధికారులతో సమీక్షా

బాడంగి, జనవరి 2, మేజర్‌న్యూస్



ప్రభుత్వ ఆదేశాల మేరకు బాడంగి మండలానికి నిర్దేశించిన 71 బీసీ కార్పొరేషన్ యూనిట్ లకు, ఈ బీసీ కార్పొరేషన్ సంబంధించి 1యూనిట్ ల పై మండల పరిధిలో సర్వీస్ ఏరియా గల బ్యాంకుల యొక్క మేనేజర్లతో గురువారం ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు వెంటనే బ్యాంకులవారీగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు పంపించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బాడంగి స్టేట్ బ్యాంక్ మేనేజర్, ఏపీజీవీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్, పినపెంకి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్, ఐఓబి డొంకినవలస బ్రాంచ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు

## మొండెంఖల్లు గ్రామం పీసా ఉపాధ్యక్షుడు ఎన్నికైన ఇంటికుప్పల



కురుపాం, జనవరి 2, మేజర్‌న్యూస్

కురుపాం మండలం మొండెంఖల్లు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకర్ రావు అధ్యక్షన ఎన్నికల అధికారిగా కృష్ణారావు పరివేక్షణ లో జరిగిన పీసా ఎన్నికల్లో ఉపాధ్యక్షుడు గిరిజన నాయకుడు ట్రైబల్ రైట్స్ ఫోరం (%=ఖీ%) జిల్లా అధ్యక్షులు నిత్యం గిరిజనలకు అందుబాటులో ఉండే గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నటువంటి రామకృష్ణారావు ను పీసా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఎప్పుడో అందుబాటులో ఉంటూ,గిరిజన హక్కులు కాపాడుతూ ,గిరిజన అందవలసిన ప్రతి ఒక్కటి కూడా అంతే విధంగా చూస్తాను అని ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మీడియా కి తెలియజేశారు. కార్యదర్శి గా గౌడు సుదర్శన్ రావు ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న గిరిజనలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలు

### నేడు ప్రారంభించనున్న శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి



నరసన్నపేట, జనవరి 2, మేజర్‌న్యూస్

నరసన్నపేట నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ ఆటల పోటీలను జనవరి 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు పోలాకి మండలం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తారు. జూనియర్ సీనియర్స్ విభాగాలలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ పోటీలలో 3వ తేదీ సీనియర్స్ అండ్ జూనియర్స్ బాయ్స్ కు కబాడీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ క్రీడా పోటీలు నిర్వహిస్తారు. నాలుగవ తేదీన బాయ్స్ కు సీనియర్స్ అండ్ జూనియర్స్ విభాగంలో అథ్లెటిక్స్ లో పోటీలు జరుగును. ఆరవ తేదీన బాలికలకు జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగంలో కబాడీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్ క్రీడలు అదే రోజు బాలికల జూనియర్స్ అండ్ సీనియర్ విభాగంలో అథ్లెటిక్స్ లో పోటీలు జరుగును. వ్యాయామ ఉపాధ్యాయులందరూ గమనించి ఈ గ్రిగ్స్ పోటీలను జయప్రదం చేయవలసిందిగా ఆర్గనైజింగ్ కమిటీ జిల్లా పరిషత్ పాఠశాల, మబగాం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## హుదా సేవలు అభినందనీయం : డిఎస్పీ శ్రీనివాసరావు

బొబ్బిలి, జనవరి 2, మేజర్‌న్యూస్

శీతాకాలం సందర్భంగా కులమతాలకు అతీతంగా చేపట్టిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సబ్ డివిజనల్ పోలీస్ అధికారి వి శ్రీనివాసరావు హాజరయ్యారు. స్వచ్ఛంద సేవా సంస్థలు మానవత్వంతో చేసే ఇలాంటి మంచి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి పి శ్రీనివాసరావు ని హుదా సభ్యులు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించడం జరిగింది. కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జే సి రాజు, ముస్లిం పెద్దలందరూ పాల్గొన్నారు.



# జిల్లా యంత్రాంగం, లోక్ సత్తా కృషితోనే జీతాలు చెల్లింపు

**లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**



విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :విజయనగరం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి.జి.హెచ్) తో పాటు మెడికల్ కాలేజీలో పనిచేస్తున్న జి.డి.ఏ.(జనరల్ డ్యూటీ అటెండర్)ల జీతాలు చెల్లింపు వెనుక జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్, ఆసుపత్రి సూపరెండెంట్ శంబంగి అప్పలనాయుడులతో పాటుగా లోక్ సత్తాపార్టీ కృషి తో జీతాలు చెల్లింపులు జరిగాయని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శుక్రవారం సూపరెండెంట్ అప్పలనాయుడు ని కలసి అభినందించిన అనంతరం భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ గడచిన ప్రభుత్వం నిర్వాకంతో రాష్ట్ర వ్యాప్తంగా 8 వందలమంది జి.డి.ఏ లు 18 నెలలుగా జీతాలు అందక చాలా ఇబ్బందులు పడ్డారని,లోక్ సత్తాపార్టీ ఆధ్వర్యంలో వీరి సమస్యను కూటమి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ తో పాటుగా ఆప్కోస్ ఎమ్.డి.వాసుదేవరావు దృష్టికి తీసుకువెళ్లి నిరంతరం పర్యవేక్షణ చేశామని,రాష్ట్ర వ్యాప్తంగా జి.డి.ఏ.లు కూడా తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాడనికి చాలా ఇబ్బందులు పడ్డారని,నూతన సంవత్సరం లోఈరోజున 24 మంది గడచి 18 నెలల జీతం సుమారు 50 లక్షల రూపాయలు విజయనగరం జిల్లా జి.డి.ఏ లు అందుకున్నారని భీశెట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాండ్రేగుల ప్రసాద్,మాతృభూమి సేవాసంఘం ప్రతినిధి ఇప్పలవలస గోపి,జి.జి.హెచ్.కార్యాలయ అధికారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి వేడుకలకు అల్లిపురం వెంకటస్వామి దేవస్థానంలో ఏర్పాట్లు



విశాఖపట్నం, జనవరి 2. మేజర్ న్యూస్ :ఈనెల 10వ తేదీన ముక్కోటి ఏకాదశి పర్వదిని వేడుకలను అల్లిపురం వెంకటేశ్వర్ల మెట్ట పై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. వి.రమాబాయి తెలిపారు.పదో తేదీ తెల్లవారుజామున ఒంటిగంట నుండి ఆరాధన, నివేదన, శ్రీ స్వామి వారి ఉత్సవ మూర్తులకు ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవ,ఉదయం 3 గంటలకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, ఆలయ మండపంలో ప్రథమ అర్చన, సహస్రనామార్చన నిర్వహిస్తారు ముందుగా 50 రూపాయలు దేవస్థానంలో చెల్లించి గోత్రనామాలు నమోదు చేయించుకున్న వారు ఉదయం 11 గంటలకు నిర్వహించే సహస్రనామార్చనలో పాల్గొనవచ్చు. 11న కూడారై ఉత్సవం, 12వ తేదీన ఉదయం 6 గంటలకు శ్రీ అమ్మవారికి నీరాటోత్సవం, విశేష తిరుమంజన సేవ,స్వామివారిని, గోదాదేవిని కళ్యాణ దంపతులుగా అలంకరిస్తారు. 13వ తేదీ భోగి పండుగ సందర్భంగా ఉదయం 5 గంటలకు అర్చనలు, 10 గంటలకు గోదాదేవికి శ్రీ రంగనాయకకు కళ్యాణం జరుగుతుంది.14వ తేదీ మకర సంక్రమణ పుణ్యకాలం, మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం ఐదు గంటలకు స్వామి వారికి విశేష అర్చనలు జరుగుతాయి. 15వ తేదీ కనుమ పండుగ సందర్భంగా ఉదయం 5గంటలకు ప్రాతః కాలార్చన,నివేదన, నీరాజన మంత్రపుష్పం, తిరువీధి మహోత్సవం, 16వ తేదీ ముక్కనుమ పండుగ సందర్భంగా పరస మహోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. 19వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ జీవీ రమాబాయి తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి మరియు గోదాదేవి కల్యాణం పరస మహోత్సవ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కేజీబీవీ పాఠశాలలో పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మ లక్ష్మీపురం, జనవరి 2, (మేజర్ న్యూస్).నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం సందర్శించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులతో మాట్లాడి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలను పంపిణీ చేసి శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్. శ్రీరంజని, మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, నాయకులు రామారావు, రవి పాఠశాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# జడ్పీచైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ రామారావు

**పూలబొకేలు అందజేసి శుభా కాంక్షలు తెలిపిన రామారావు, సర్పంచ్ నిర్మల...**

చైర్మన్ శ్రీనివాసరావుకు శాలువా కప్పి సన్మానించిన రామారావు, నిర్మల...

గరుగుబిల్లి, జనవరి1, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కు గురువారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు, మరుపెంట గ్రామ పంచా యతీ సర్పంచ్ ఉరిటి నిర్మలలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావుకు ఎంపీపీ రామారావు, సర్పంచ్ ఉరిటి నిర్మల లు పూల బొకేలు, పళ్ళు, అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేసిన అనంతరం జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావుకు ఎంపీపీ రామా రావు, సర్పంచ్ ఉరిటి నిర్మలలు, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

# రాజ్యాంగ వ్యతిరేకపరమైన జీవో నెంబర్ 70లో సమూలంగా మార్పులు చేయాలి

**టీ జోగారావు, సీనియర్ న్యాయవాది, అడ్వైజర్..ఆర్టీసీలో అక్రమ సస్పెండ్, ట్రాన్స్ఫర్లను ఆపాలి**

**పార్వతీపురంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



పార్వతీపురం, జనవరి 2, మేజర్ న్యూస్ : కార్మికుల హక్కులు పకడబందీగా అమలు చేసేందుకే రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపాంతరం చెందాయని, వాటిని కొంతమంది ప్రయోజనం కొరకు కోట్లాదిమంది కార్మికుల హక్కులు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని, ఇది చట్ట విరుద్ధమైన చర్యని సీనియర్ న్యాయవాది మరియు లీగల్ అడ్వైజర్ టి.జోగారావు అన్నారు. గురువారం పార్వతీపురం స్థానిక సుందరయ్య భవనంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోగారావు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను తూట్లు పొడుస్తూ కార్మికులతో చలగాట్టలాడిన దేశాలు గాని ప్రాంతాలు గాని అభివృద్ధి చెందినట్టు చరిత్రలో లేదని అన్నారు. విధానపరమైన లోపాలను కప్పిపుచ్చేందుకు దిగివనున్న కార్మికులపై జులం ప్రదర్శించడం సరైనది కాదని ఆర్టీసీ వర్కర్లు చేసే చిన్న చిన్న తప్పులకి సస్పెండ్లు ట్రాన్స్ఫర్లు చేయడం సరైనది కాదని ఇది చాలా అన్యాయమని మండిపడ్డారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్.డబ్ల్యూ.ఎఫ్ విజయనగరం జోనల్ అధ్యక్షులు వి.రాములు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యల పరిష్కారం కొరకు చేసే భవిష్యత్తు పోరాటాలకు పూర్తి మద్దతు ఉంటుందని, అలాగే యజమాని చేతులలో కార్మికులు కీలు బొమ్మలు కారని, ఎదిరించే శక్తి ఉమ్మడిగా మనందరిలో కలిగి ఉండాలని అన్నారు.అనంతరం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ 1/2019 సర్కులర్ను విధిగా అమలు చేయాలని, ఎంవిఏ సెక్షన్ 124 ప్రకారం టికెట్ తీసుకోవాల్స.

# రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలు పరిష్కారం



నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్:రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని తహశీల్దార్ సుదర్శన రావు చెప్పారు. నెల్లిమర్ల మండలం పూతికపేటలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతాంగ సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజల వద్దకే అధికారులు వచ్చి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. పాస్పుస్తకంలో పేరు మార్పులు, ఆన్లైన్ సమస్యలు, రహదారి సమస్యలు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకో వచ్చన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిష్క రించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జనసేన మండల నాయకులు యడ్ల గోవిందరావు, వైసిపి నాయకులు లెంక గోవిందరావు, ఆర్ఐ వేణుగోపాల్, రీ సర్వే డిటి సత్యనారాయణ, మండల సర్వేయర్ దివ్య మానస, సబ్ రిజిస్ట్రార్ కె రాజు, విఆర్ ఓలు సౌజన్య, యడ్ల సన్యాసి రావు, సచివాలయ సర్వేయర్ తుమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు కృషిచేయాలి

**మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు వెల్లడి.. ఉల్లిభద్రలో విధులు బాధ్యతలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం**

**డి ఆర్ పి లుగా బొత్స రవి కుమార్ ,జి రవికుమార్ తదితరులు**



గరుగుబిల్లి, జనవరి 1, మేజర్ న్యూస్: పాఠశాలల అభివృద్ధికి యాజమాన్య కమిటీలు తమ వంతు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు అన్నారు. మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయిలో పాఠశాల యాజమాన్య కమిటీ విధులు, బాధ్యతలుపై ఒకరోజు శిక్షణా కార్య క్రమమును నిర్వహించారు. ఈసంద ర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు, విధులు, బాధ్యతలు ,బాలల హక్కులు పరిరక్షణ, ఎస్ఎం సి సమావేశాలు నిర్వహణ, విధి విధానాలు పాఠ శాలల అభివృద్ధికి ప్రణాళికలు, పాఠశాలలు సామాజిక తనిఖీ తదితర అంశాలపై పాఠశాల యాజమాన్య కమిటీలకు శిక్షణ ఇచ్చారు.

ఈశిక్షణా కార్యక్రమంలో డి ఆర్ పి లు బొత్స రవికుమార్, జి రవికుమార్, ఏ మహేష్ లు, వ్యవ హరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కంచుమోజు రామ్మోహనరావు, సి ఆర్ పి బోను రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# జీడి మామిడి తోటల్లో సస్య లక్షణపై అవగాహన కార్యక్రమం

జనవరి 2, జనవరి 2 గుమ్మలక్ష్మీపురం (మేజర్ న్యూస్) :జీడిమామిడి తోటల్లో సస్య రక్షణపై రైతులకు అవగాహన ఉండాలని గుమ్మలక్ష్మీపురం మోడల్ యూనిట్ ఇన్చార్జి కే. భూషణ్ తెలిపారు. గురువారం మండలంలో ఎల్విన్ పేట పంచాయతీ, రేగులపాడు గ్రామంలో జీడి మామిడి తోటలకు సస్యరక్షణపై జీడి రైతులకు యూనిట్ ఇన్చార్జి కమిడి భూషణ్ అవగాహన




పరిచారు. ఈ మేరకు గుమ్మలక్ష్మీపురం మండలం రేగులపాడు గ్రామంలో 25 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లోజీడి మామిడిలో సస్యరక్షణపై పుల్లటి మజ్జిగ,పంచగవ్య, పేడ మూత్రం ద్రావణం, ద్రవ జీవామృతం,వాటి ఉపయోగాలు మరియు వాటి తయారీ విధానం పై రైతులకు అవగాహన ఉండాలని అన్నారు. మరియు పుల్లటి ఈ మేరకు రైతులు మజ్జిగ తయారీ విధానం రైతులకు నేరుగా చేసి చూపించడం జరిగిందని, **పుల్లటి మజ్జిక ద్వారా ఉపయోగాలు:** దీనివల్ల పూత రాలకుండా చిగురు రావడానికి పిందే మాడిపోకుండా ఉపయోగపడు తుందని, ఈ పుల్లటి మజ్జిగను చిగురు దశలో ఒకసారి, పూత దశలో ఒకసారి పిందే దశలో ఒకసారి మొత్తం మూడుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా పంచగవ్య తయారు చేసి ఇదే పద్ధతిలో పిచికారి చెయ్యడం వలన పిక్క నాణ్యత పిక్క బరువు మంచి దిగుబడి వస్తుందని ఆన్నారు. మరియు పేడ మూత్రం ద్రావణం అగ్గి తెగులు భూజ తెగులు రాకుండా నివారించడానికి ముందు జాగ్రత్తగా తయారు చేసి పిచికారి చేసుకుంటే ఉపయోగపడుతుందన్నారు. ఈ విధంగా చేయడం వల్ల పూత నిలబడి ఇటువంటి తెగులు రాకుండా మంచి దిగుబడి నాణ్యమైన పంట వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏం.టి. నిర్మలదేవి, ఎల్ 3 దీపా మరియు వి. ఓ . ఏ రవికుమార్ తదితరులు హాజరయ్యారు.

# పెన్షన్ల ఫిర్యాదులపై అధికారుల బృందం విచారణ



మునగపాక మేజర్ న్యూస్ జనవరి 2 : మండలంలో 27 పెన్షన్లపై వచ్చిన ఫిర్యాదుల మేరకు డిపిఓ ఆర్ శిరీష రాణి, ఎంపీడీవో ఎం ఉషారాణి, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఈ ఓ పి ఆర్ డి ఎం సోమరాజు, రెండు బృందాలుగా వెళ్లి పెన్షన్లపై విచారణ చేపట్టారు, ప్రభుత్వం ఐ. వి. ఆర్. ఎస్. ఫోన్ ద్వారా పెన్షన్ల ఎంక్వైరీ నిమిత్తం 1, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బులు అడుగుతున్నారా లేదా,2. ఒకటో తారీఖున పెన్షన్ ఇస్తున్నారా లేదా,3, పెన్షన్ ఇచ్చేటప్పుడు సిబ్బంది మీతో ఎలా ప్రవర్తిస్తున్నారు? అనే ప్రశ్నలు ద్వారా వచ్చిన ఫిర్యాదుల మేరకు మండలంలో ఉమ్మలాడ, అరబుపాలెం, చుచు కొండ, ఉమ్మలాడ, గణపర్తి, గంటవాని పాలెం, మునగపాక, పి ఆనందపురం గ్రామాలలో స్పెషలాఫీసర్ మల్లికార్జున, డిపిఓ ఆర్ శిరీష రాణి రెండు బృందాలుగా వెళ్లి విచారణ చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఈ ఓ పి ఆర్ డి ఎం సోమరాజు, ఏవో ప్రసాద్, గ్రామాలలో గల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా డైరీల ఆవిష్కరణ

పార్వతీపురం, జనవరి 2, మేజర్ న్యూస్ : ఉద్యోగ సంఘాల వివిధ శాఖల నూతన ఆంగ్ల సంవత్సర డైరీ, క్యాలండర్ లను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో పలు శాఖల ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు చిత్తశు ద్ధితో కృషి చేయాలని అన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధికి సమష్టి తోడ్పాటు అవసరమన్నారు. అనంతరం రెవెన్యూ అసోసియేషన్, ఏపీ ఇరిగేషన్, రహదారులు మరియు భవనాలు శాఖ, మున్సిపల్ ఎంప్లాయిస్ వర్క్ చార్జర్లు అసోసియేషన్ ల డైరీలు, క్యాలండర్ లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎ పీజే ఏ సి అమరావతి రెవెన్యూ జిల్లా అధ్యక్షులు శ్రీరాం మూర్తి, ఏపీజేఏసీ అమరావతి జనరల్ సెక్రటరీ డి.జి.ప్రసాద రావు, జల వనరుల శాఖ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి. గౌరీ నాయుడు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎం. ధనుంజయ నాయుడు, ఉపాధ్యక్షులు డి .ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.




# మండలంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి విస్తృత ప్రచారం



సీతానగరం జనవరి 3 మేజర్ న్యూస్: మార్చి నెలలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న శ్రీమతి కోరెడ్ల విజయ గౌరి మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలో గల ఆర్ వెంకంపేట, సీతానగరం, బూర్జ, నిడగల్లు ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను కలుసుకొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 33 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేశానని విద్యారంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన తనకు ఉన్నదని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో గొంతు వినిపించే అవకాశం తనకు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ సమస్యలపై నిబద్ధతతో నిస్వార్థ పోరాటం చేస్తున్న పిడిఎఫ్ కు అవకాశం ఇవ్వాలని ఉత్తరాంధ్ర నుంచి మండలిలో మొదటి మహిళా ప్రాతినిధ్యాన్ని బరపరచాలని కోరారు. ఈ పర్యటనలో ఆమె వెంట యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స ప్రసాదరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు బూరాడ ఆదినారాయణ మరియు ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామతీర్థం దేవాలయానికి రూ.18.32. లక్షలు ఆదాయం

నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్:పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానానికి హుండీల ద్వారా రూ.18.32 లక్షలు ఆదాయం లభించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధి వై శ్రీనువాసరావు వెల్లడించారు. రామతీర్థం



దేవస్థానంలో విజయనగరం ఎసి కార్యాలయం నుంచి వచ్చిన జి శ్రామ్ ప్రసాద్, కె పద్మావతి పర్యవేక్షణలో గురువారం హుండీల లెక్కింపు నిర్వహించారు. హుండీలను పైడిమాంబ సేవా సంఘం, రామతీర్థం ఎపిజివి బ్యాంకు సిబ్బంది లెక్కించారు. కార్య నిర్వహణాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ హుండీల ద్వారా రూ.18,32,397 ఆదాయం వచ్చిందని, బంగారం, వెండి రాలేదని చెప్పారు.

## రసాయన ఎరువులు సరైన పద్ధతులలో వినియోగించుకోవాలి

### -ఏవో కొల్లి తిరుపతిరావు,

పాచిపెంట, జనవరి 2, మేజర్ న్యూస్: ఎరువుల యొక్క ఉపయోగాలను తెలుసుకొని రసాయన ఎరువులను సరైన పద్ధతులలో ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో గురువారం తాడూరు గిరిజన గ్రామంలో పొలం పిలుస్తుంది అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నత్రజని ఎరువు యూరియా రూపంలో వేస్తున్నారని, పంటలు పెరుగుదలకు ఉపయోగపడుతుంది కాబట్టి మూడు దశలలో సిఫారసు చేసిన మోతాదులో యూరియాను వేసుకోవాలని అన్నారు. భాస్వరం ఎరువు వేరు వ్యవస్థ వృద్ధికి ఉపయోగపడుతుందని కాబట్టి విత్తనం తో పాటు లేదా ఆఖరి దుక్కిలో లేదా విత్తనం నాటిన వారం రోజులు లోపు మాత్రమే డి ఏ పి లేదా 20-20-0-13 వంటి కాంప్లెక్స్ ఎరువులను వేసుకోవాలని తెలిపారు. పొటాష్ ఎరువు పంట ఆరోగ్యానికి దిగుబడికి మరియు నాణ్యతకు సంబంధించిన ఎరువు కాబట్టి నిర్ణీత మోతాదును రెండు భాగాలుగా చేసి విత్తనంతో పాటు ఒక భాగం పూత దశలో రెండవ భాగం వేసుకోవాలని తెలిపారు. విచక్షణ రహితంగా ఎరువులు వాడితే ఖర్చు పెరిగి దిగుబడి తగ్గడమే కాకుండా భౌతిక మరియు రసాయనక స్వభావం దెబ్బతింటుందని తెలిపారు. ఏక పంట విధానాన్ని





విడిచిపెట్టి చేసుకోవాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## అత్యధిక కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించిన శంకర్ ఫౌండేషన్

మేజర్ న్యూస్, విశాఖపట్నం : శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, నాయుడుతోట విశాఖపట్నం, గడచిన 2024 వ సంవత్సరములో అద్భుత పనితీరు కనపరిచి 33,175 మందికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి ఘనత సాధించిందని . ఇందులో 68 శాతము కంటి రోగులను డాక్టర్ వై స్ ఆర్ ఆరోగ్య శ్రీ / డాక్టర్ ఎన్. టి . ఆర్ వైద్య సేవ ద్వారా కంటి పరీక్షలు, కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి పేదల జీవితాలలో వెలుగులు నింపి సమాజసేవలో శంకర్ ఫౌండేషన్ ముందంజలో నిలిచిందని . ఈ కాలములో 1,96,148 మంది ఔట్పషెంట్స్ కు కంటి వైద్యం ద్వారా అంధత్వ నివారణకు కృషి చేసింది అని శంకర్ ఫౌండేషన్ డి.జి.ఎం. (పి .ఆర్.) కే బంగార్రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరము సందర్భముగా జరిగిన కార్యక్రమములో ఇంత అద్భుత పనితీరును సాధించిన హాస్పిటల్ కంటి వైద్యులకు , సిబ్బందికి మేనేజింగ్ ట్రస్టీ, ఆత్మకూరి కృష్ణ కుమార్, జనరల్ మేనేజర్ కే రాధాకృష్ణన్ ప్రశంసించి ఈ సంవత్సరము 2025 లో కూడా మరింత ప్రగతి సాధించి నూతన శిఖరాలను అందుకోవాలని కోరారు .అదేవిధముగా కంటి హాస్పిటల్ యొక్క ఔట్ రీచ్ టీం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 505 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 34,305 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 12,903మందికి ఉచితముగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి హాస్పిటల్ ఉచిత రవాణా ద్వారా వారివారి కుగ్రామాలకు తరలించడము జరిగింది . శ్రీకాకుళం , మద్దిలపాలెం , మధురవాడ , గాజువాక లో వున్న శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్స్ శాఖలు అద్భుత పనితీరు సాధించి సమాజ సేవలో నిమగ్నమై వేలాదిమంది జీవితాలలో ఆశాజ్యోతిని నింపారన్నారు.

## క్షయవ్యాధిపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి

నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్:క్షయవ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి కె. సత్యం తెలిపారు.రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం టిబిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.టిబిపై విద్యార్థులందరూ పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. రెడ్ క్రాస్ ప్రభోదకులు డాక్టర్ సి




వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్షయ లక్షణాలు వ్యాప్తి, నివారణపై క్లుప్తంగా వివరించారు. టిబి లక్షణాలు కనిపిస్తే అందుబాటులో ఉన్న వైద్యులను సంప్రదించి మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని ముందుగానే నివారించ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ పిఓలు ఎన్ అప్పారావు, ఎల్ సంధ్య, అధ్యాపకులు డివిడి ప్రసాద్, డి గౌరీ పి సుధాకర్ పాల్గొన్నారు.

# 4న యువజన ఉత్సవ్



పార్వతీపురం, జనవరి 2, మేజర్ న్యూస్ : జిల్లా యువజన ఉత్సవ్ 2024 ను ఈ నెల 4న నిర్వహించనున్నట్టు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి కె వెంకట ఉజ్వల్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ప్రతీ సంవత్సరం జనవరి 12న జాతీయ యువజనోత్సవాలు జరుపుకుంటున్నామని అన్నారు. ఈసారి జిల్లా యువజన ఉత్సవ్ కార్యక్రమం జనవరి 4వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో జిల్లా నెహ్రు యువ కేంద్రం ఆధ్వర్యంలో జరుపుటకు నిర్ణయించామని పేర్కొన్నారు. జిల్లా యువజన ఉత్సవ్ లో పాల్గొను విద్యార్థినీ, విద్యార్థులు, యువత ఆ రోజు 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు జానపద నృత్యాలు, జానపద గీతాలు, రకరకాల పోటీలు నిర్వహిస్తామని అన్నారు. పోటీలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానంలో గెలుపొందితే జనవరి 2025న జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు పంపుతామని తెలిపారు. ఉత్సాహవంతులైన 15 నుండి 29 సంవత్సరాల వయసు ఉన్న యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారిలో అంతర్లీనంగా ఇమిడియున్న కళా ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని కోరారు. సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకొని, జాతీయ సమైక్యతను పెంపొందించుటకు ఈ పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని ఆయన అన్నారు. యువత స్ఫూర్తివంతంగా నైతికతతో భావితరాలకు వారసులుగా భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను నిలబెట్టుటకు ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్న ఉద్దేశ్యముతో సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువ కళాకారుల ప్రతిభను ప్రదర్శించుటకు వేదిక ఏర్పాటు చేయడమైంది.

## మృతుని కుటుంబానికి అండగా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు



గుమ్మలక్ష్మీపురం, జనవరి 2, (మేజర్ న్యూస్). కందికొత్తల పండుగ సందర్భంగా వేడి సాంబారులో పడి మృతి చెందిన రమేష్ కుటుంబానికి గుమ్మలక్ష్మీపురం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు రూ. 5000 ఆర్థిక సహాయం అందించి ఆర్థికంగా ఆదుకున్నారు. గురువారం చెముడుగూడ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కందికొత్తల ఉత్సవాల్లో ప్రమాదవశాత్తు సాంబారులో పడి గాయపడి మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొత్తాడ గౌరీ శంకర్ రావు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాలక ప్రేమానంద్, టి వినోద్,వహీద్ ఖాన్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాయకరావుపేట జనవరి 2 మేజర్ న్యూస్: పాయకరావుపేటలో గురువారం ఎంపీపీ ఇసరపు పార్వతి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.డిపార్ట్మెంట్లు వారీగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు.ఈ సమావేశంలో సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొని పలు సమస్యలు సభ దృష్టికి తీసుకొచ్చారు.గ్రామాల్లో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకి సంబంధించిన సమాచారం ఎంపీటీసీలకు,సర్పంచ్లకు అధికారులు తెలియచేయట్లేదని మాసాహెబ్ పేట ఎంపీటీసీ కొంతం నరేష్ సమావేశంలో ప్రశ్నించారు.శ్రీ




రాంపురంలో సచివాలయం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ సమావేశంలో తెలిపారు.పంచాయతీల నుంచి రావలసిన కరెంటు బకాయిలు రూ.కోటి 48 లక్షలు ఉన్నాయని ఎలక్ట్రికల్ ఏ.ఈ మహంకాళేశ్వరరావు సభ దృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి,మండల పరిషత్ సూపరిండెంట్ సి.హెచ్.ఆర్.కే వర్మ,డిప్యూటీ తహసిల్దార్ రాజేంద్రప్రసాద్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో త్వరలో ఎగుమతి ఆధారిత యూనిట్ ఏర్పాటు

### -సెంచూరియన్ ఉపాధ్యక్షులు డిఎన్ రావు

నెల్లిమర్ల, జనవరి 2, మేజర్ న్యూస్:సెంచూరియన్ లో త్వరలో ఎగుమతి ఆధారిత యూనిట్ నెలకొల్పనున్నట్లు ఆ సంస్థ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు వెల్లడించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశంలోనే ఒక విశ్వవిద్యాలయంలో ఎగుమతి ఆధారిత యూనిట్ నెలకొల్పడం ఇదే ప్రథమమని అన్నారు. ఇక్కడ నుంచి ఆస్ట్రేలియా, ఇతర దేశాలకు ఎగుమతులు చేపడతామని అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒకరు వ్యవస్థాపకునిగా ఎదగాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజ్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్, స్వయం ఉపాధి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆదాయాన్ని పెంచడం, అదనపు ఆదాయాన్ని కల్పించడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రస్తుతం సెంచూరియన్ లో డ్రోన్ల తయారీ, డ్రోన్ల పరిశోధన, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్లు నెలకొల్పామన్నారు. దాంతోపాటు స్మార్ట్ అగ్రికల్చర్ లో భాగంగా డ్రాగన్ పండ్ల మొక్కల పెంపకం, వెనిలా సాగు చేపట్టనున్నామని వివరించారు.



సెంచూరియన్ ద్వారా యువతకు, మహిళలకు తక్కువ కాలంలో శిక్షణనిచ్చి వారికి ఉపాధి కల్పించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ తో కూడా అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నామని వివరించారు. సమావేశంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం అధ్యక్షులు ప్రొఫెసర్ ముక్తికాంత్ మిశ్రా, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, డాక్టర్ పల్లవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, జనవరి 2, (మేజర్ న్యూస్): మండల కేంద్రంలో ఉన్న పలువురిని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి గురువారం పరామర్శించారు. ముందుగా స్థానిక ఆంధ్రపత్రిక రిపోర్టర్ శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నారని తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక తేదేపా సీనియర్ నాయకులు గంటా జగం ఆరోగ్య పరిస్థితి బాగోలేదని తెలుసుకొని, వారిని



కూడా పరామర్శించారు. తొందరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నాయకులు రామారావు, మన్మధ, రవి తదితరులు ఉన్నారు.

# పౌష్టికాహారం కిట్లను సిద్ధం చేయండి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్




పార్వతీపురం, జనవరి 2, మేజర్ న్యూస్ : జిల్లాలోని అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు అందిస్తున్న బలవర్ధకమైన ఆహారంతో పాటు అదనంగా పౌష్టికాహారాన్ని (న్యూట్రీషన్) అందిం చేందుకు అవసరమైన కిట్లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, డిఆర్డిఏ తదితర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గర్భిణీ స్త్రీలలో హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉంటుందని, ఎక్కువగా చింతపండును వినియోగించడం ద్వారా హెమోగ్లోబిన్ తగ్గే అవకాశం ఉన్నందున, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. చింతపండుకు బదులుగా పులుపునిచ్చే ఇతర కాయగూరలను వంటల్లో వినియోగించుకునేలా ప్రజలకు వివరించాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీలలో హెమోగ్లోబిన్ శాతం పెంచేందుకు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా బలవర్థకమైన ఆహారాన్ని అందిస్తున్న సంగతిని గుర్తుచేసారు. దీనితో పాటు జిల్లా యంత్రాంగం తరపున అదనంగా న్యూట్రిషన్ విలువలు కలిగిన డ్రైఫ్రూట్స్, పండ్లను అందించేలా కిట్లను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకోసం స్థానిక స్వయం సహాయక మహిళా సంఘాలు, ఐసిడిఎస్ లేదా ఇతర వ్యాపారవేత్తలతో మాట్లాడి సిద్ధం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీలు ఇచ్చే ఆహారంతో పాటు ఈ న్యూట్రిషన్ కిట్లను గర్భిణీ స్త్రీలు తీసుకోవడం ద్వారా వారిలో హెమోగ్లోబిన్ బాగా పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కిట్లను రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రితో ప్రారంభోత్సవం చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## పెన్షన్లు పంపిణీలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులుపై విచారణ


### తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఎంపీడీవో మేరీ రోజ్

గొలుగొండ మేజర్ న్యూస్: పెన్షన్ దారులకు పంపిణీ చేసే పెన్షన్ లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి పూర్తి నివేదిక ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ ఈ శ్రీనివాసరావు ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇటీవల పంపిణీ చేసిన పెన్షన్ లో 28 మంది లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆయా లబ్ధిదారుల నుండి సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు అందరినుండి ప్యాకేజించిన సమాచారం ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. పెన్షన్ పంపిణీలు ఎవరైనా పెన్షన్ దారులు నుండి డబ్బులు వసూలు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.



## మృతుని కుటుంబానికి 50 వేలు ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి

### మృతుని కుటుంబానికి పది లక్షల ఆర్థిక సహాయ



(మేజర్ న్యస్), గుమ్మలక్ష్మీపురం క్రీడా మైదానంలో ( హెచ్ గ్రౌండ్ ) ఆదివారం నిర్వహించిన కందికొత్తల ఉత్సవాల్లో పాల్గొని ప్రమాదవశాత్తు వేడి సాంబారు టబ్బులో పడి మృతి చెందిన రమేష్ కుటుంబానికి మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి రూ. 50,000 ఆర్థిక సహాయం చేశారు. గురువారం చెముడుగూడ గ్రామానికి వెళ్లి బంధువులను పరామర్శించారు. రమేష్ మృతి అత్యంత బాధాకరమని అన్నారు. అనంతరం గుమ్మ లక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడారు. రమేష్ కుటుంభానికి ప్రభుత్వం రూ. 10 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె. దీనమయ్య, కురుపాం ఎంపిపి శెట్టి పద్మావతి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు బొత్తాడ గౌరీ శంకర్రావు, ఎల్విన్ పేట సర్పంచి ఆర్. చైతన్య స్రవంతి, వైసిపి నాయకులు జి.గిరిబాబు, కొత్తకోట కిషోర్ కుమార్, వహీద్ ఖాన్, వెంకట్ రమణ, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# టిడ్కో కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్... ఎంఎల్ఏ అదితితో కలిసి కాలనీల పరిశీలన



విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 02 ః ఏపి టిడ్కో కాలనీల్లో వీలైనంత త్వరగా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి ఆయన గురువారం టిడ్కో కాలనీలను పరిశీలించారు.
ముందుగా సోనియా నగర్ టిడ్కో కాలనీని కలెక్టర్ సందర్శించారు. విద్యుత్ సదుపాయం, రోడ్లు, త్రాగునీటి వసతుల గురించి టిడ్కో, మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ దాదాపు 90 శాతం మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. సుమారు 411 ఇళ్లకు విద్యుత్ సదుపాయం కల్పించామన్నారు. లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. తక్షణమే వీధిలైట్లు వేయాలని, ఇళ్లచుట్టూ ప్రహరీగోడ నిర్మించి, ఆర్చ్‌ను నిర్మించాలని ఆదేశించారు. కాలనీలో దొంగతనాల నివారణకు పోలీసు అవుట్‌పోస్టును ఏర్పాటు చేయాలని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటాలన్నారు. ప్రతీ ఇంటికీ కుళాయి కనక్షన్ వేయాలని, నెలాఖరులోగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖరుకు లబ్దిదారులతో సమావేశాన్ని నిర్వహించాలని, ఫిబ్రవరి మొదటికల్లా లబ్దిదారులంతా ఇళ్లలో నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారిపల్లి టిడ్కో కాలనీలోని ఇళ్లను కలెక్టర్, ఎంఎల్ఏ పరిశీలించారు. ఇక్కడ 2880 ఇళ్లను నిర్మించారు. లబ్దిదారులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు రూ.19కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, దానిలో ఇప్పటివరకు రూ.11 కోట్లు వరకు ఖర్చు చేసి పనులను పూర్తి చేశామని తెలిపారు. అప్రోచ్ రోడ్డు, సిసి రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణం కొంత పెండింగ్‌లో ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గత ఆరునెలలుగా పనులు ఆపివేసినందుకు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పనులను ప్రారంభించాలని, నెల రోజుల్లో అప్రోచ్ రోడ్డును, సుమారు 1.8 కిలోమీటర్ల మేర పెండింగ్‌లో ఉన్న త్రాగునీటి పైప్‌లైన్‌ను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తక్షణమే వీధిదీపాలను ఏర్పాటు చేయాలని, రేపటినుంచే పారిశుధ్య పనులను నిర్వహించాలని నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. లబ్దిదారులతో సమావేశం నిర్వహించి పిఎం సూర్యఘర్ పథకం క్రింద ఇళ్లకు సోలార్ విద్యుత్ కనక్షన్ పెట్టుకొనేవిధంగా చైతన్య పరచాలని కలెక్టర్ సూచించారు.
ఈ సందర్భంగా ఎంఎల్ఏ అదితి గజపతిరాజు మీడియాతో మాట్లాడుతూ, టిడ్కో కాలనీల్లో వీలైనంత త్వర్వగా కనీస సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. లబ్దిదారులు నివాసం ఉండేవిధంగా మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు సమీపంలో నిర్మించిన సబ్ స్టేషన్‌ను శుక్రవారమే ప్రారంభిస్తామని చెప్పారు. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో లబ్దిదారులు ఇళ్లలోకి రాకుండా వేచి చూస్తున్నారని, సదుపాయాలను కల్పించిన వెంటనే వారందరినీ ఇళ్లలోకి రప్పిస్తామని చెప్పారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించిందని, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో లబ్దిదారుల జాబితాలను కూడా మార్చేశారని, జాబితాలను తనిఖీ చేసి, వారికి న్యాయం జరిపేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేర్లను తొలగించిన లబ్దిదారులు అప్పట్లో తమకు ప్రభుత్వం అందజేసిన మంజూరు పత్రాలను తీసుకొని తమను సంప్రదించాలని అదితి కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్ పర్సన్ పాలవలస యశశ్వి, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ లక్ష్మణరావు, మెప్మా పిడి సత్తిరాజు, టిడ్కో ఇఇ డివి రమణమూర్తి, విజయనగరం, నెల్లిమర్ల తాసిల్దార్లు కూర్మనాధరావు, సుదర్శన్, నెల్లిమర్ల మున్సిపల్ కమిషనర్ అప్పలరాజు, ఇతర అధికారులు, టిడిపి నాయకులు ఐవిపి రాజు, బొద్దుల నర్సింగరావు, అవనాపు విజయ్, కర్రోతు నర్సింగరావు, అనురాధ, బిజెపి నాయకులు ఇమంది సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాంధ్రప్రదేశ్ ను మధ్యాంధ్రప్రదేశ్గా మార్చేశారు!

**- ప్రజలకు సంక్షేమానందించి నూతన వెలుగును నింపండి...**

**- ఏడు నెలల పాలన ఏడిపించే పాలనగా మారింది..**

**- నూతన సంవత్సర దినోత్సవ వేడుకల్లో వాసుపల్లి గణేష్ కుమార్**

విశాఖపట్నం, మేజర్ న్యూస్ , జనవరి 02 ః జగనన్న హయాంలో ఉన్న విద్యాంధ్రప్రదేశ్ నీ నేడు కూటమి ప్రభుత్వం మద్యంఆంధ్రప్రదేశ్ గా తయారు చేశారని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. ఆశీలమెట్ట కార్యాలయంలో నూతన సంవత్సర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని దక్షిణ వైసిపి శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గత మేనిఫెస్టోను టిడిపి వెబ్సైట్ నుంచి తొలగిస్తే.. నేడు మేనిఫెస్టోను చంద్రబాబు తన మెమొరీ నుంచి తీసేసాడని దుయ్యబట్టారు. అబద్దాలాడి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ను గాలికి వదిలేసిందనీ ఆరోపించారు. ఏడు నెలల కూటమిపాలన పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. గత ప్రభుత్వంలో కంటే 80% మద్యం 40% బీర్ల విక్రయాలు జరిగాయన్నారు. సంపద సృష్టించడం అంటే ఇదే నా చంద్రబాబు అంటూ వాసుపల్లి ప్రశ్నించారు. సీఎం సొంత నియోజకవర్గం కుప్పంలోనూ గంజాయి సాగు విచ్చలవిడిగా ఉందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులను పథకాలతో పాటు నష్టపోయిన అనేక దుర్ఘటనలో తక్షణ సహాయంతో ఆదుకున్నారనీ గుర్తు చేశారు. మత్స్యకారులు అంటే చిన్న చూపు చూస్తున్న చంద్రబాబు వైఖరి మార్చుకోవాలన్నారు. ఏడు నెలల పాలన కాస్త ప్రజలను ఏడిపించే పాలనగా మారిందన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి అందించిన పథకాలతో పేద మధ్య తరగతి కుటుంబాల్లో వెలుగులు నిండాయన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వలన మరల వారి జీవితాల్లో చీకటి అలుము కున్నాయన్నారు. ఈ నూతన సంవత్సర దినోత్సవ సందర్భంగా ఇప్పటికైనా



కూటమి ప్రభుత్వం బుద్ధి మార్చుకొని ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా నాడు జగనన్న పథకాలతో పాటు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ ను కూడా ప్రజలకు అందించాలని వాసుపల్లి గణేష్కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దక్షిణ ప్రజలకు, వైసీపీ శ్రేణులకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో 34 వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి , 27వ వార్డ్ మాజీ కార్పొరేటర్ అమ్మాజి , వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, దశమంతులు మాణిక్యాలరావు చిన్ని, దొడ్డి బాపు ఆనంద్,అలుపన కనక రెడ్డి,బిసెట్టి ప్రసాద్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్,ఆలయ గుడి చైర్మన్లు లండ రమణ, వడ్డది దిలీప్,మాజీ డైరెక్టర్ నాగమణి,నీలపు లక్ష్మి,వాసరాల సుబ్రహ్మణ్యం ( బుజ్జి), వైజాగ్పాత్రం రాజ్ పాత్రుడు,వివేకానంద అప్పారావు,తాడి రవి తేజ,కోన శంకర్, కోన ప్రకాష్,వాసుపల్లి రాజ్ కుమార్,బేవార మహేష్,వెంకటరావు, శివ,వాసుపల్లి బంగారమ్మ, సూరిబాబు,రామరాజు, చేపల రాజు, సాగర్,గుజరాపు రవి,రాము, జగన్, రమణమ్మ,సుధారెడ్డి, పోలవరపు ప్రసాద్ దంపతులు. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 4న ఏ ఎల్ పురం పంచాయతీలో గ్రామసభ

## సర్పంచ్ “లోచల సుజాత”



గొలుగొండ మేజర్ న్యూస్. ఈనెల 4న ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో గ్రామాభివృద్ధి కై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో సర్పంచి లోచల సుజాత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురంలో 10గంటలకు నిర్వహించే చర్చా కార్యక్రమంలో విధిగా ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొనాలని అలాగే తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు.

# నేటి నుండి మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామక ప్రక్రియ

**- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

విజయనగరం క్రైం , మేజర్ న్యూస్ : స్టైఫెండరీ మహిళా పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రాధమిక రాత పరీక్షలో అర్హతసాధించిన అభ్యర్ధులకు జనవరి 3, 4 , 6 తేదీల్లో పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం తెలిపారు.గురువారం నిర్వహించిన 3వ రోజు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది అభ్యర్థులుహాజరుకావాల్సి ఉండగా, 341 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి. ,పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు.నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో,పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీవకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత స్వయంగా పర్యవేక్షించారు.మహిళా అభ్యర్థులకు జనవరి 3, 4 , 6వ తేదీల్లో మూడు రోజులపాటు పోలీసు పరేడ్ గ్రౌండులో పి.ఎం.టి. మరియుపి.ఈ.టి. పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. మహిళాఅభ్యర్థులకు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలను నిర్వహణను



పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా మహిళా పోలీసు సిబ్బందిని నియమించామన్నారు. మహిళా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ విధులు నిర్వహించే మహిళా సిబ్బంది, అధికారులునిర్వహించాల్సిన విధులు గురించి ఇప్పటికే దిశా నిర్దేశం చేసామన్నారు. అభ్యర్ధులకు ముందుగా హాల్ టిక్కెట్స్ ను పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం,అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్నఅభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యంకలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ విస్తీర్ణం కొలతలు నిర్వహించి, అర్హత సాధించినఅభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలుయూనివర్స్, ఎం.వీరకుమార్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురుపలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పీఈటీలు , ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

# తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి పేరు పునరుద్దరణ



విజయనగరం బ్యూరో, మేజర్ న్యూస్ , జనవరి 02 ః రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషితో, తాటిపూడి రిజర్వాయర్‌కు గొర్రిపాటి బుచ్చి అప్పారావు రిజర్వాయర్‌గా పేరును పునరుద్దరిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వాయర్‌కు గొర్రిపాటి పేరును పునరుద్దరించాలని ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి కూడా మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీంతో మంత్రి కొండపల్లి ఈ అంశాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేసిన కృషి ఫలితంగా పేరు పునరుద్దరణ జరిగింది. తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణానికి విశేష కృషి చేసిన, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు గొర్రిపాటి బుచ్చిఅప్పారావు పేరును ప్రభుత్వం పునరుద్దరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన గ్రామాల్లో పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం

## అధికారి డాక్టర్ జగన్మోహన్ రావు.. గ్రామాల్లో ఆరోగ్య సర్వేలను ఏ విధంగా చేపడుతున్నారని ఆరా!





గుమ్మలక్ష్మీపురం,జనవరి2: (మేజర్ న్యూస్). వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆరోగ్య సమస్యలను సకాలంలో గుర్తించాలని,మారుమూల గిరిజన గ్రామీణులకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేయాలని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. గుమ్మలక్ష్మీపురం మండలంలో గురువారం ఇరిడి, లిక్కిడి, మండ, పి.ఆమిటి గ్రామాలను సందర్శించారు. గ్రామాల్లో ఆరోగ్య సర్వేలు ఏమేరకు చేపడుతున్నారు? వ్యాదులను గుర్తించడం, చికిత్స, నివారణకు చర్యలు తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు.ఆరోగ్య సర్వే రికార్డులు పరిశీలించారు.దీర్ఘకాలిక రోగుల పర్యవేక్షణ, కొత్తగా నమోదైన ఎన్సిడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గృహ సందర్శనలు చేసి వృద్ధులు,గర్భిణీ, బాలింతలతో డాక్టర్ జగన్మోహన్ మాట్లాడి వారి ఆరోగ్య స్థితిగతులను, అందుతున్న వైద్య సేవలపై తెలుసుకున్నారు. టిక్కబాయ్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు, ఎత్తులను పరిశీలించి రికార్డులు తనిఖీ చేసారు.చిన్నారులతో మాట్లాడి వారి పరిజ్ఞానాన్ని గమనించారు. పౌష్టికాహారం(టిహెచ్ఆర్) గర్భిణీలు సద్వినియోగం చేసుకునేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో మందుల లభ్యత వాటి కాలపరిమితి తేదీలను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ప్రతీ రోజూ కేంద్రంలో ఎంతమందికి ఆరోగ్య తనిఖీలు నిర్వహిస్తున్నారని రికార్డులో పరిశీలించారు. ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకోవాలని ఆదేశించారు. మారుమూల గ్రామ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందజేయాలన్నారు. అనంతరం పి.ఆమిటి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల హిమోగ్లోబిన్ పరీక్షల మరియు ఆరోగ్య వివరాల రికార్డులు తనిఖీ చేసారు. కిశోర బాలికల్లో రక్త హీనత లేకుండా దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు వేయడాన్ని గమనించారు. పాఠశాలలో సిక్ రిజిస్టర్ పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ జయగౌడ్, యర్రాయమ్మ,ప్రధానోపాధ్యాయులు పార్వతి,వైద్య సిబ్బంది మౌనిక, సునీత, జ్యోతిలక్ష్మి, శాంతి, దివ్యభారతి, యమున,రత్నప్రసాద్, ప్రకాష్, అంగన్వాడీ సిబ్బంది సుబ్బలక్ష్మి,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ ఫిర్యాదుల పై అధికారులు విచారణ

పాయకరావుపేట జనవరి 2 మేజర్ న్యూస్: ప్రభుత్వం ఐ.వి.ఆర్.యస్ ఫోన్ ద్వారా పెన్షన్లు ఎంక్వయిరీ నిమిత్తం 1 పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బులు అడుగుతున్నారా,2 ఒకటో తారీకున పెన్షన్ ఇస్తున్నారా లేదా,3 పెన్షన్ ఇచ్చేటప్పుడు సిబ్బంది మీతో ఎలా ప్రవర్తిస్తున్నారు అనే ప్రశ్నలు ద్వారా వచ్చిన ఫిర్యాదులు మేరకు అధికారులు విచారణ చేపట్టారు.15 గ్రామపంచాయతీలో 32 పెన్షన్ ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా 32 పెన్షన్ లబ్ధిదారులను అధికారులు విచారించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి జీ.వీ లక్ష్మి,తహసిల్దార్ జి.సత్యనారాయణ, ఎంపీడీవో జయ ప్రకాష్ రావు,మండల విస్తరణ అధికారి సి.హెచ్ చంద్రశేఖర్,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు

విశాఖపట్నం, మేజర్ న్యూస్ , జనవరి 02 ః విశాఖపట్నం జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండరు ఈరోజు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మరియు జిల్లా రెవిన్యూ అధికారి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రమేష్, నగర అధ్యక్షులు యోగి, నగర కార్యదర్శి రవిశంకర్, డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు నవీన్ రాజ, రవి కృష్ణ, మహిళా నాయకులు విజయకుమారి, శైలజ ఇతర నాయకులు పల్లా మహేష్, రవికృష్ణ, రామకృష్ణ, లక్ష్మణ్ , రాజు, సిద్ధార్థ, సురేష్, చంద్రశేఖర్, వరుణ్, వరలక్ష్మి, రామారావు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ క్యాలెండర్, డైలీ ఆవిష్కరణ

దుంబ్రిగుడ, జనవరి 2 మేజర్ న్యూస్:- యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్ డైరీలను గురువారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి ఎస్ సుందర్రావు మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిక పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పనిచేస్తుందని ఆయన చెప్పారు. అనంతరం ఆ




సంఘ జిల్లా అధ్యక్షుడు వి మహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు ప్రభుత్వ విద్యా విధానం ప్రైవేటు కరణ కాకుండా ప్రభుత్వమే నడిపించే విధంగా యుటిఎఫ్ పనిచేస్తుందని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య, ఆడిట్ కమిటీ సభ్యుడు ఎల్ నారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ, రాజారావు, నాయకులు దుక్కు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు ,డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ




దుంబ్రిగుడ, జనవరి 2 మేజర్ న్యూస్:- పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్, డైరీలను స్థానిక మండల ఎంఈఓ ఎస్ సుందర్రావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పి ఆర్ టి యు పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎం శ్రీనివాస్, రామ్ చందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత పద్ధతుల సాగు లాభాదాయకం

దుంబ్రిగుడ, జనవరి 2 మేజర్ న్యూస్:- ప్రకృతి వ్యవసాయం, పర్యావరణహితసాగుతో లాబాధాయకమని ఆదివాసీ రైతు సంఘం సెంట్రల్స్ ఫర్ ఫారెస్ట్రీ ప్రొగ్రాం అధికారిణి నాగమణి అన్నారు. మండలంలోని గుంటగన్నెల పంచాయతీ లక్కలో ఆదివాసీ రైతు సామార్థ్యాల పెంపుదలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు ౢ సంఘాల



బలోపేతానికి ఆదివాసీ రైతు సంఘం సెంట్రల్స్ ఫర్ ఫారెస్ట్రీ కృషి చేస్తోందన్నారు. సాగులో మెలకువలు, సలహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రైతు సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఆదివాసీ రైతు సంఘాలకు ట్రక్కు పెట్టెలు, పనిముట్లను పంపిణీ చేశారు. వ్యవసాయ నిపుణులు సాయిదుర్గ(హైదరాబాద్) ప్రోజెక్ట్ సమన్వయకర్త గాసినాయుడు, ఆ సంస్థ ప్రతినిధులు లక్ష్మి, మాలతి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

### రూరల్ ఎస్సై సంతోషి

పార్వతిపురం రూరల్ జనవరి 2 (మేజర్ న్యూస్): మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు ఉపయోగించడం తో జీవితాలు నాశనం కావడమే కాకుండా ,అది చట్టపరంగా శిక్షార్హులని దీనిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని రూరల్ ఎస్సై బి సంతోషి అన్నారు. జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు సంకల్పం అవగాహన సదస్సు మండలంలోని నర్సిపురం గ్రామంలో




గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించడం ,రవాణా చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటివి నేరమని అలాగే వీటికి బానిస కాకుండా తమ తమ పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. చదువులు ఉపాధి కోసం తల్లితండ్రులను వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్తున్న ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులపై కుటుంబ సభ్యులు దృష్టి సారించాలని వారి యొక్క తీరు ప్రవర్తన మానసిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు పరిశీలించాలని అవగాహన కల్పించారు. ప్రస్తుతం గాంజా వంటి మత్తు పదార్థాలు కు యువత బానిస అవుతున్నారని కళాశాలకు వెళ్తున్న ప్రతి ఒక్కరూ స్నేహితులతో కూడి చెడు మార్గాల్లో వెళ్లకుండా తల్లిదండ్రులు వారిపై నిఘా పెట్టాలని అన్నారు .ఈ సంకల్ప సదస్సులో రూరల్ హెచ్సీ తో పాటు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం నర్సీపట్నం సబ్-డివిజన్‌లో నమోదైన కేసులు వివరాలు వెల్లడించిన డిఎస్పి మోహన్



నర్సీపట్నం జనవరి 2 మేజర్ న్యూస్: గత సం. (2024) లో నర్సీపట్నం సబ్-డివిజన్ పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్కుల నమోదైన కేసులు వివరాలును నర్సీపట్నం డిఎస్పి, మోహన్ వివరాలు వెల్లడించారు పోలీసు అధికారులు, సిబ్బంది గత సం. లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి అక్రమ రవాణా పై దాడులు నిర్వహించి 62 కేసులు నమోదు చేశామని ఈ కేసుల్లో 179 మందిని అరెస్టు చేసి, సుమారు 1883 కేజీల గంజాయిని, రూ.11,17,120/- నగదును సీజ్‌ేశామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది గత సం. లో పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాల పై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోగా. పేకాట స్థావరాల పై దాడులు నిర్వహించి 140 కేసులు నమోదు చేశామని. ఈ కేసుల్లో667 మందిని అరెస్టు చేసి రూ.13,49,329/- నగదును సీజ్ చేశారు. కోడిపందాల స్థావరాల పై దాడులు నిర్వహించి 101 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 293 మందిని అరెస్టు చేసి రూ. 1,08,063/- నగదును సీజ్ చేశామన్నారు. హెల్మెట్/సీటుబెల్టు ధరించని వారి పైన, ట్రిపుల్ రైడింగ్, ఓవర్లోడింగ్, డ్రంక్ డ్రైవ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘునదారుల పైన మోటారు వాహనాల చట్టప్రకారంగా 15,025 కేసులు నమోదు చేశారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పైన 893 కేసులు నమోదు చేశామని బహిరంగ ప్రదేశాలల్లో మద్యం సేవించే వారిపై 3226 కేసులు నమోదు చేయడమైనదని వివరించారు మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, భద్రత, రోడ్డుసేఫ్టీ, తదితర అంశాల పై జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆటోల ఓవర్లోడింగ్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణ పై అప్రమత్తం చేశారు. విజుబుల్ పోలిసింగ్ లో వాహనాల తనిఖీలు, ఫూట్ పెట్రోలింగ్ నిర్వహించారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో రాత్రివేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ....బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు. గత సం. (2024) లో నర్సీపట్నం సబ్-డివిజన్ పరిదిలో సుమారు 989 .ఐపిసి/బి ఎన్ ఎస్ కేసులు నమోదు అయినవి. వాటిలో పెద్ద నేరాలు అనగా 7 హత్యలు, 2 సొత్తు కొరకు హత్యలు, ఒక రోబరీ, 13 మానభంగ కేసులు, 14 కేసులు నమోదు చేయలమైనదని దీనిలో ముఖ్యముగా మాకవరపాలెం పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన 2 సొత్తు కొరకు హత్యలు లో చాకచక్యముగా దర్యాప్తు చేసి ముద్దాయి (ఇతను 6 కేసులలో నిందితుడు) ని అరెస్ట్ చేయడమైనది. అతని వద్ద నుండి రూ. 2,75,000/- విలువ గల సొత్తును రికవరీ చేసినారు. మరియు పాయకరావుపేట పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన రోబరీ కేసులో చాకచక్యముగా దర్యాప్తు చేసి 04 ముద్దాయిలను అరెస్ట్ చేసి, రూ. 3,20,000/- విలువ గల సొత్తును రికవరీ చేశామని వివరాలను వెల్లడించారు.

## తాండవ ప్రాజెక్టును సందర్శించిన ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ

నాతవరం జనవరి 2, కోస్టల్ మేజర్ న్యూస్ : ఇటీవల అనకాపల్లి జిల్లా తాండవ ప్రాజెక్టు చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కరక సత్యనారాయణ గురువారం తాండవ ప్రాజెక్టును సందర్శించారు.తాండవ జలాశయం దగ్గరలోని శ్రీ నల్లగొండమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని పూజలు



నిర్వహించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్టు అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తాండవ వైస్ చైర్మన్ మేడపురెడ్డి జోగిబాబు, నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ,ఈ ఈ బాలశౌరి డి.ఈ.అనురాధ, ఏ .ఈ ప్రేమకుమార్, శ్యామ్, మాజీ ఎంపీటీసీ లు కాశపు నూకరాజు , శివలంక మల్లేశ్వరరావు, అప్పన సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కశింకోట గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా తయారీ స్థావరాలపై రూరల్ పోలీసుల ఉక్కుపాదం

### 3వేల లీటర్ల సారా తయారీ పులుపు ధ్వంసం






నర్సీపట్నం జనవరి 2, మేజర్ న్యూస్ : నర్సీపట్నం మండలంలోని ధర్మసాగరం గ్రామ శివారులో నాటుసారా తయారీ స్థావరాలపై నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ ఆదేశాలతో రూరల్ ఎస్ ఐ పి రాజారావు, సిబ్బంది గురువారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటుసారా తయారీకి ఉపయోగించే 3వేల లీటర్ల సారా తయారీ పులుపును ధ్వంసం చేశామని, అంతేకాక నాటు సారా తయారీకి ఉపయోగించే వంట సామాగ్రిని కూడా ధ్వంసం చేశామని రూరల్ ఎస్సై రాజారావు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై మాట్లాడుతూ, ముందుగా అందిన ఖచ్చితమైన సమాచారంతో ఈ దాడులు నిర్వహించామన్నారు. ధ్వంసం చేసిన సారాపులుపు ఎవరికి సంబంధించినదో విచారణ చేస్తున్నామన్నారు. నాటు సారా తయారీ, రవాణా, అమ్మకందారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రూరల్ పరిధిలో ఎక్కడైనా నాటుసారా తయారీ, అమ్మకాలు, అక్రమ మద్యం అమ్మకాలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లయితే తమకు సమాచారం అందించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ దాడులలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బహుజన గర్జన మహాసభను విజయవంతం చేయండి

### బహుజన రక్షణ పోరాట సమితి నాయకులు ఒమ్మి నర్సింగరావు యాదవ్

నర్సీపట్నం, జనవరి 2, మేజర్ న్యూస్ : ఇటీవల నర్సీపట్నంలో సర్వసుద్ది నాగేశ్వరరావు అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పాతకులకు విధితమే. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా బాధిత కుటుంబానికి అండగా నిలబడాలనే ఉద్దేశంతో యాదవ సంఘం, బహుజన రక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో కొంత నగదును సేకరించి ఇవ్వడానికి సిద్ధం చేశామని బహుజన రక్షణ సమితి నాయకుడు ఒమ్మి నర్సింగరావు యాదవ్ ( వంశీ మాస్టారు ) వెల్లడించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 5వ తేదీ ఆదివారం శ్రీకన్య కూడలి నుంచి అభిద్ సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి, సిటీ క్లబ్ ఆవరణలో సభ నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశానికి నాలుగు మండలాల నుంచి బహుజనులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకి ర్యాలీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ ర్యాలీని బహుజనులు విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రరావు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, తదితర ప్రాంతాల



నుంచి యాదవ సంఘము పెద్దలు, బహుజన నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇకపై ఎవరికి ఎటువంటి సమస్యలు ఎదురైనా సంఘటితంగా పోరాడి సాధించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్, ఒమ్మి నూకరాజు యాదవ్, పల్లా కృష్ణ (బుజ్జి) యాదవ్, నమ్మి రాజబాబు, జోగా చంద్రమౌళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి శిక్షణా తరగతులు




పలాస జనవరి 2 మేజర్ న్యూస్:పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న 108 సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా ఏఈఎంఎస్ పలాస ఓఈ జగన్ పర్యవేక్షణలో ఓజేటి నెయ్యిల కృష్ణ శిక్షణ తరగతులు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,నవజాత శిశువుల కొరకు ప్రథమ చికిత్స,ఎస్ యుఆర్ డాక్యుమెంటేషన్ 108 అంబులెన్స్ లో ఉండే పరికరాలు,మందులు,వాటి ఉపయోగాల గురించి శిక్షణ సమీక్ష తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలాస డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఈ.యం.టి లు పాల్గొన్నారు.

## 10 వార్డు లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



ఆరిలోవ, జనవరి 2 (మేజర్ న్యూస్ ): జీవీఎంసీ, 10 వ వార్డులో విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు , స్థానిక వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మిరాజశేఖర్ తో కలిసి వార్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 2 కోట్ల 50 లక్షలు రూపాయలు వార్డులో పనులు కు జీవీఎంసీ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. వివేకానంద నగర్ పార్క్ అభివృద్ధి పనులకు సుమారు 30 లక్షల జీవీఎంసీ నిధులతో పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 10 వ వార్డు టిడిపి అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, వార్డు టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణి , జనసేన వార్డు ప్రెసిడెంట్ బండి రాజా రమేష్, బీజేపీ ప్రెసిడెంట్ దొంతల రమణ, టిడిపి మహిళా నాయకురాలు కొండమ్మ , నాయకులు మద్దిల రాజేష్, మూర్తి, వివేకానంద నగర్ కమిటీ, సుందర్ నగర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్పంచ్ నూకరాజుని పరామర్శించిన అమర్నాథ్, ప్రసాద్

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 2 మండలంలో వాడ్రాపల్లి గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మాజీమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాదు పరామర్శించారు, వారు మాట్లాడుతూ నూకరాజు ఆరోగ్య విషయాలపై అడిగి, డాక్టర్ సలహా మేరకు



వైద్యం పొంది కొంత మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు, అదే గ్రామానికి చెందిన కోయిలాడ దశావతారం ను కూడా పరామర్శించారు, ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎంపీపీ బోద్దపు గోవిందా, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, తిమ్మరాజుపేట ఉప సర్పంచ్ కాండ్రేగుల జగన్,నాయకులు పెతకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల కనుము నాయుడు, మల్ల డీలరు అప్పలనాయుడు, బొడ్డేడ సత్యనారాయణ, కొణతాల శివరామకృష్ణ, ఎల్లపు పారునాయుడు, నరాల శెట్టి సూర్యనారాయణ, పల్లె అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చెర్లోపాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

### ప్రారంభించిన జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం జనవరి 2 మేజర్ న్యూస్: విశాఖపట్నం శంకర్ పౌండేషన్ ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంలో మాకిరెడ్డి చంటిబాబు ఆధ్వర్యంలో గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం రామాలయం వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేవారు. ఈ శిబిరాన్ని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ప్రారంభించారు. ఈ శిబిరంలో కంటి వ్యాదిగ్రస్తులు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. గ్రామస్థాయిలో ఇలాంటి శిబిరాన్ని ఏర్పాటు చేసిన చంటిబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లిలో మేలుకొలుపు కార్యక్రమం

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 2 మండలంలో వాడ్రపల్లి గ్రామంలో పెద్ద రామాలయం వద్ద మేలుకొలుపు కార్యక్రమం పెతకం శెట్టి రామజోగు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు, ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ధనుర్మాసం మొదలుకొని నెల గంట పెట్టినప్పుడు నుంచి భోగి వరకు వేకుజమున నాలుగు గంటల నుంచి చల్లటి నీళ్లతో స్నానం చేసి ప్రజలు మహిళలు భక్తులు శ్రీరాములస్వామివారిని భజనలతో గ్రామ పురవీధుల గుండా తిరిగి పెద్ద రామాలయం కు చేరుకొని పూజల నిర్వహించి తీర్థప్రసాదములతో భక్తులకు పంపిణీ చేసి శ్రీరామ నామం జపంతో రాములవారికి సేవ చేస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో పెతకం శెట్టి రామ జోగినాయుడు, కొణతాల శివరామకృష్ణ, మల్ల శేషు, దాడి చి న్నారావు, ఎల్లపు పారు నాయుడు, మల్ల జోగి నాయుడు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

దుంబ్రిగుడ, జనవరి 2 మేజర్ న్యూస్:- భూ సమస్యల పరిష్కారానికే వేదికగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తోందని అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి అన్నారు. పోతంగి పంచాయతీ బిల్లాపుట్టు గ్రామంలో రెవెన్యూ సదస్సును అధికారులు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకోవా లనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను చేపడుతుందన్నారు. వీటిని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు. మాజీ ఎంపీపీ దన్నెరావు, వార్డు సభ్యులు లక్ష్మణ, బూత్ ఇన్చార్జిసీతన్న, రెవెన్యూ అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.



# కొత్తూరులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

### హాజరైన మాజీ మంత్రులు అమర్నాథ్, ముత్యాల నాయుడు






అనకాపల్లి, జనవరి 2, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం కొత్తూరు మేజర్ పంచాయతీ పరిధిలోని శారదానగర్ ప్రాంతంలో గురువారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బీశెట్టి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, విశాఖ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు, చోడవరం మాజీ ఎంఎల్ఏ కరణం ధర్మశ్రీ, పెందుర్తి మాజీ ఎంఎల్ఏ అధీప్ రాజ్, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ బీశెట్టి వరాహ సత్యవతి, రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు నడుమ జగన్ కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ఏఎస్ రాజా, అభయాంజనేయ బ్లడ్ బ్యాంక్ ల సంయుక్త అధర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో సుమారు 72 మంది రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపిపి గొర్లి సూరిబాబు, జిల్లా పార్టీ నాయకులు మళ్ల బుల్లిబాబు, జాజుల రమేష్, మందపాటి జానకి రామ రాజు, మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు, జగన్ అభిమానులు, జగన్ గ్యారేజీ సభ్యులు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు, కొత్తూరు వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావంకి తరలిరండి

## రవీంద్ర మేడపాటి



గాజువాక ,మేజర్ న్యూస్: జనవరి 5న విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావానికి తరలిరావాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మేడపాటి పిలుపునిచ్చారు. గురువారం నాడుగాజువాక బిజేపి కార్యాలయంలో నియోజకవర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5న విజయవాడలో జరుగబోయే హైందవ శంఖారావం సభకు అన్ని ప్రాంతాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆన్ లైన్లో కేవలం విశాఖ నుంచే ఇరవై వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మంది నమోదు చేసుకున్నారని అన్నారు. హిందూ దేవాలయాల భూముల పరిరక్షణకు , ఆలయాలపై వచ్చే ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికి వినియోగించాలని,ఆలయాలపై ప్రభుత్వాల పెత్తనం లేకుండా స్వయం ప్రతిపత్తి కల్పించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో ఈ సభ ద్వారా తీర్మానం చేయడం జరుగుతుంది అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ గాజువాక నుండి పదిహేను వందల మంది బస్సులు మరియు రైలులో బయలుదేరి వెలతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు , కృష్ణంరాజు , శశధరన్ పిల్లై,రోహిణి,లలిత,రంగనాయకులు,గరికిన పైడిరాజు,నాగేశ్వరరావు,పేర్ల అప్పారావు,మహేష్,వరలక్ష్మి,అనిత,ఈశ్వరరావు,కృష్ణారెడ్డి,బొత్స జగదీష్,సిరసపల్లి సత్యనారాయణ,సాలాపు నూకరాజు ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా

పలాస, జనవరి 2 మేజర్ న్యూస్:కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు జిల్లా ఎస్పీ కె వి మహేశ్వర రెడ్డి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఎచ్చెర్ల లో పోలీసు కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియ ఉన్నందున కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని చెప్పారు.ఈ విషయాన్ని కాశీబుగ్గ పోలీసు డివిజన్ పరిధిలో గల మండలాల ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

## అనకాపల్లి డీఎం అండ్ హెచ్ఓగా రవికుమార్



అనకాపల్లి, జనవరి 2, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా నూతన డీఎం అండ్ హెచ్ఓగా పీ రవికుమార్ గురువారం భాద్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన ప్రమోషన్ లలో భాగంగా ఈయన విజయనగరం ఏరియా హాస్పిటల్ నుంచి అనకాపల్లి జిల్లా డీఎం అండ్ హెచ్ఓగా ప్రమోషన్ పై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ఎంఎస్వికె బాలాజీ అనకాపల్లి జిల్లా లేప్రస్సి అధికారిగా ఆయన గతంలో నిర్వహించిన ఉద్యోగానికి పరిమితం అయ్యారు.

## ఓ ఇంటిలోకి దూరిన మానసిక పరిస్థితి బాగోలేని మహిళ



సీతమ్మ ధార జనవరి 2 (మేజర్ న్యూస్ ): ఆరిలోవ పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం ఏయూటీడి సిబ్బంది ఒక మహిళను రెస్క్యూ చేయడానికి ఆరిలోవ వెళ్ళడం జరిగింది. ఈమె పేరు సంధ్య (45), తనకు ఓ.సి.డి జబ్బు ఉండటం వలన ఆరిలోవలో ఒకరి ఇంటిలో దూరిపోయి బాత్రూమ్ లో స్నానం చేస్తుండటంతో, వాళ్ళు బయపడి పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసుల సహకారంతో ఏయూటీడి సిబ్బంది వెళ్లి ఆమెను పట్టుకుని టీ.యస్.ఆర్. మహిళా షెల్టర్ హోంకి తరలించడం జరిగింది. సంధ్య మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో వెంటనే ట్రీట్మెంట్ ప్రారంభించారు. మేనేజర్ జ్యోతిర్మయి మరియు కేర్ టేకర్ ప్రశాంత్ ఈ రెస్క్యూలో పాల్గొన్నారు.

## తోట గరువు హై స్కూల్ లో సైన్స్ ఫేర్ కమిటీ సమావేశం

**- జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్**

జీవీఎంసీ 10వ వార్డులో గల తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ శుక్రవారం నిర్వహిస్తున్న



సందర్భంగా వివిధ నిర్వహణ కమిటీ సభ్యులు సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమ్ కుమార్ పాల్గొని ఏర్పాట్లుపై సమీక్షించారు. స్టేజి నిర్మాణం, ప్రాజెక్టుల ప్రదర్శనకు సంబంధించిన సౌకర్యాలు, భోజనాల ఏర్పాటు, అతిధులకు ఆహ్వానం వంటి అంశాలపై ఆయన సంబంధిత కమిటీ సభ్యులతో చర్చించారు.ఉదయం 9గంటలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అతిథులతో ప్రదర్శన ప్రారంభిస్తామని అందుకు అనుగుణంగా సిబ్బంది పని చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు క్విజ్ నిర్వహిస్తామన్నారు. ఉత్తమ ప్రాజెక్టుల ఎంపికను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేస్తామని చెప్పారు. అందరూ ఐక్యంగా సమన్వయంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.సమావేశంలో సర్వశిక్ష అభియాన్ ఏపీసీ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ప్రతి కమిటీలోని సభ్యులు తమకు అప్పగించిన పనిని సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడీ-1 అరుణజ్యోతి, డీసీఈ బోర్డు కార్యదర్శి ఎంవీ కృష్ణకుమార్, సీనియర్ హెచ్ఎం మురళీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ కప్పల ప్రసాద్, హెచ్ ఎం జీకేడీ భవాని, ఎంఈవోలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

### పలాస తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి




పలాస జనవరి 2 మేజర్ న్యూస్: రెవెన్యూ సదస్సులను లబ్ధిదారులు వినియోగించుకోవాలని పలాస మండల తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి కోరారు.భూ సమస్యలు ఏమైనా ఉన్నట్లు అయితే రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసుకుంటే తక్షణమే భూ సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. పలాస మండలం నీలిభద్ర గ్రామంలో రెవెన్యూ సదస్సులు పైలెట్ స్కీములో భాగంగా గురువారం రైతులతో కలిసి గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూ సమస్యలపై ఇప్పటికే చాలా ప్రాంతాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేసుకున్న 45 రోజుల్లో భూ సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ వాయిలపల్లి సునంద, మండల సర్వేలు చంద్రశేఖర్, గిరి,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.బి.బర్ధన్‌కు ఘన నివాళి



గాజువాక, మేజర్ న్యూస్:ప్రజల పక్షాన ఎన్నో ఉద్యమాలు చేసి తన జీవితాంతం పోరాడిన యోధుడు సిపిఐ జాతీయ సమితి పూర్వ ప్రధాన కార్యదర్శి ఏ.బి. బర్ధన్ కు గాజువాక నియోజక వర్గ సీపీఐ సమితి ఘన నివాళులు అర్పించింది . గురువారం పెద గంట్యాడ పో తీ న సన్యాసి రావు భవన్ లో ఏ.బి .బర్ధన్ 9 వ వర్ధంతి ఘనంగా జరిగింది. బర్ధన్ చిత్ర పటానికి సిపిఐ కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఏ.బి బర్ధన్ సిపిఐ జాతీయ సమితి ప్రధాన కార్యదర్శి గా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరు సాగించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కు మన మంతా కృషి చేయాలని పిలుపు నిచ్చారు . సిపిఐ నాయకులు కె.అచ్యుత రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పల్లేటీ పోలయ్య , జి. ఆనంద్ ,కె. అచ్యుత రావు . కె. పొతయ్య, అప్పారీ విష్ణు మూర్తి, .పి.దుర్గా రావు,, వై. దేముల్లు పాల్గొన్నారు.

## ఆనందపురంలో రెవెన్యూ సదస్సు

### 61 ఫిర్యాదులు

అనందపురం, జనవరి 2 మేజర్ న్యూస్: ఆనందపురం మండలం ఆనందపురం గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ




సదస్సులో 61 అర్జీలు రైతుల నుండి తీసుకున్నామని, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని డిప్యూటీ తాసిల్దార్ చేతన్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమంలో వీఆర్వో అప్పారావు, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, సూరిబాబు, మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, అంగటి రాము, రెడ్డి బాబు, బమ్మిడి సూర్యనారాయణ తారక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీఠంలో సేవ చేసిన మహిళలకు చీరలు పంపిణి

గాజువాక ,మేజర్ న్యూస్: హరిహరపుత్ర శబరి పీఠంలో ఘనంగా చివరి అంబలం పూజ నిర్వహించారు. హరిహర పుత్ర శబరి పీఠంలో గురువారం నాడు రైట్ ఛాయిస్ ఎడిటర్ మూల గిరిబాబు స్వామి చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ బీసీ రోడ్ సంజీవ కాలనీ శివాలయం లో కేరళ గురు స్వామి ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుంచి హరి హర పుత్ర శబరి పీఠం స్థాపించి ఎన్నో వేల మంది స్వాములు మాల ధారణ చేసిన ఘనత ఈ హరి హర పుత్ర శబరి పీటానికి దత్తుతుందన్నారు. ఎంతోమంది గురు స్వాములను తయారు చేసిన ఘనత కూడా ఈ పీటానికి దక్కుతుందని ప్రతి సంవత్సరము అక్టోబర్ నెలలో పీఠం నెలకొల్పి సంక్రాంతి పండగ రోజున జరిగే మకర జ్యోతి



వరకు పీఠం నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందన్నారు .కన్నె స్వామిల నుంచి గురు స్వాముల వరకు ఇక్కడ మాల ధారణ చేసి అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకుంటారని ఇక్కడ ప్రతి బుధవారం అయ్యప్ప పూజ ఘనంగా చేస్తుంటారు అన్నారు. అనంతరం మహిళలకు చీరల పంపిణీ చేశారు. చీరలు అందుకున్న మహిళలు మాట్లాడుతూ పీఠం పెట్టిన నుంచి చివరి వరకు అయ్యప్ప స్వామి కి సేవ చేసే భాగ్యం మాకు దక్కింది అని పీఠం చుట్టూ పక్కల ఉన్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు . ఈ చీరలు పంపిణి కార్యక్రమం లో గురు స్వామి బైపిల్లి త్రినాథ్ గురు స్వామి, శ్రీను గురు స్వామి ,లోహిత్ స్వామి, మైచర్ల శ్రీను స్వామి, శశికళ కేటరింగ్ స్వామి, తదితరు స్వామీలు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన దీక్ష

### కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో శాంతి హెూమం



పార్వతిపురం రూరల్ జనవరి 2 (మేజర్ న్యూస్): స్థానిక శ్రీ విద్యా సర్వ మంగళ దేవి పీఠంలో వారం రోజులు పాటు వేదమంత్రోచ్చారణ మధ్య జరిగిన పంచయాతన దీక్ష యాగం గురువారం ముగిసింది. దీక్ష పూర్ణాహుతితో ముగింపు సందర్భంగా వేదపండితులు మురుపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమము ,సుందరకాండ పారాయణం సువాసిని అర్చనలు ,శాంతి హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. దుర్గగుడి ప్రాంగణంలో పంచయాతన దీక్ష డిసెంబర్ 25వ తేదీ నుంచి వారం రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. దీక్ష నిర్వహించడం మూలంగా సుఖశాంతులతో అమ్మవారు కరుణాకటాక్షాలు ఉంటాయని పీఠం వ్యవస్థాపకులు కాళిదాసు శర్మ అభిప్రాయపడ్డారు.

# శంబర జాతరకు పక్కాగా ఏర్పాట్లు ఉండాలి




పార్వతీపురం, మక్కువ జనవరి 2మేజర్ న్యూస్ :శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పోలమాంబ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై ..

## విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్

ఆనందపురం జనవరి 2 మేజర్ న్యూస్ : ఆనందపురం మండలంలో ఘట్టమనేని రిసార్ట్లో విశాలాంధ్ర 2025 నూతన క్యాలెండర్ ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ (బోస్ బాబు)చేతుల మీదగా క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ ప్రజల పక్షాన,ప్రజా సమస్యలు ప్రభుత్వానికి చేరవేసి పరిష్కారం చూపే పత్రిక విశాలాంధ్ర జాతీయ పత్రిక అని పత్రిక సేవలను ఈ సందర్భంగాకొనియాడారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ రౌతు నాగరాజు, తెలుగుదేశం నాయకులు సర్పంచులు బి ఆర్ బి నాయుడు, అప్పలరాజు, ఆబోతు అప్పల రాము. ఎర్ర పైడిరాజు, షినగం రామకృష్ణ కోరాడ వైకుంతం, తాత్రాజు. అప్పారావు, బంటుపల్లి .శ్రీను వాసరావు, బుజ్జి, శంకర్రావు, శేఖర్, శ్రీనివాస రావు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# కొర్లాం రెవిన్యూ సదస్సులో ఏ డి రమణ మూర్తి..!

**రైతులతో ముఖా ముఖి సత్వర పరిష్కారానికి హామీ.!**

**రెవిన్యూ సదస్సులు నిర్వహణ పై ఏ డి కి వివరించిన ఎమ్మార్వో అజూ రఫీ జాన్.!**

మెరకముడిదాం జనవరి 2 మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా రైతులుకున్న భూ సమస్యలు పరిష్కారం కొరకు రెవిన్యూ సమస్యలు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె వి రమణ





మూర్తి అన్నారు.గురువారం మెరకముడిదాం మండల రెవెన్యూ సదస్సుల పరిశీలనకు కొర్లాం గ్రామ పర్యటన కు వచ్చిన ఏ డి రమణ మూర్తి రైతులతో ముఖా ముఖి నిర్వహించారు. ఇంతవరకూ జరిగిన రెవిన్యూ సదస్సులు నిర్వహణ వాటి పరిష్కారం కొరకు తీసుకున్న చర్యలు పై మండల రెవెన్యూ అధికారి అజూ రఫీ జాన్, మండల సర్వేయర్ శంకర రావు,డిప్యూటీ తహశీల్దార్ భాస్కర రావులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రెవిన్యూ గ్రామం లో ఇంతవరకూ, జరిగిన రెవిన్యూ సదస్సులు పై ఎమ్మార్వో అజూ రఫీ జాన్ ఏ డి కి వివరించారు. రెవిన్యూ సదస్సుల నిర్వహణ పై ఏ డి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సులో డిప్యూటీ తహశీల్దార్ భాస్కర రావు, మండల సర్వేయర్ శంకర్రావు , మండల వెలుగు సర్వేయర్ బి రాము , కొర్లాం సర్పంచ్ ప్రతినిధి బూర్ల సురేష్ కుమార్ గ్రామ సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గొండుపాలెం ఫీడర్లో విద్యుత్తుకు అంతరాయం

కే.కోటపాడు, జనవరి 2 (మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ గొండుపాలెం ఫీడర్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని స్థానిక విద్యుత్ సబ్స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ తీగలు మార్చడం లైన్ మెయింటినెన్స్ పనులు కారణంగా గొండుపాలెం ఫీడర్ పరిధిలోని గొండుపాలెం చౌడువాడ గుల్లిపెల్లి మల్లం పాలెం గ్రామాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని చంద్రశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఇంటింటి కొళాయి పనులుకు భూమి పూజచేసిన సర్పంచ్ రమణ

రావికమతం జనవరి 2 మేజర్ న్యూస్ : మండలంలో తట్టబంద పంచాయతీలో ఇంటింటి కొళాయి నిర్మాణ పనులకు సర్పంచ్ సర్పంచ్ గోకవాడ రమణ గురువారం భూమి పూజ చేశారు. పంచాయతీలో కసిరెడ్డి పాలెం, బలిజ పాలెం గ్రామాలకు ఇంటింటి కొళాయిలు ఏర్పాటుకు జల జీవన్ మిషన్ పథకం లో భాగంగా 46 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అవ్వడంతో నిర్మాణ పనులును సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




పంచాయతీలో అన్ని శివారు గ్రామాలకు ఇంటింటి కొళాయిలు ఏర్పాటుకు కోటి రూపాయలు మంజూరు అయ్యే అన్నారు. ఇప్పటికే మూడు గ్రామాల్లో పనులు ప్రారంభం కాగా తాజాగా పనులు ప్రారంభించిన రెండు గ్రామాలతో కలిపి పంచాయతీలో అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయిలు ద్వారా త్రాగునీరు సరఫరా చేయనున్నామని ఆయన తెలిపారు.

# జ్యూట్ మిల్లు బకాయిలు చెల్లిస్తాం



మేజర్ న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 6 నెలల నుండి జ్యూట్ మిల్లు బకాయిలు చెల్లిస్తామని ఇంతవరకు చెల్లించలేదు. తక్షణమే జ్యూట్ మిల్లు యాజమాన్యాన్ని రప్పించిచర్చలు జరిపించి కార్మికుల సమస్య లును పరిష్కరి స్తారనికోరుతున్నమని టి ఎన్. టి.యు.ఎస్ . నాయకులు మద్దిల దేముళ్లు, నరవ రామారావు, కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు దల్లి అప్పల రెడ్డి, ఏం. ఆదినారాయణ, ఏ.ఐ టి. యు. సి. నాయకులు ఈశ్వరరావు, అచ్చారావు, ఇంటెక్ నాయకులు జీరు వవెంకట రెడ్డి తదితరులు తెలిపారు.

# సీఎం చంద్రబాబును కలిసిన నాలుగో తరగతి ఉద్యోగుల యూనియన్ నాయకులు



పరవాడ ,జనవరి 2, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా తమ కేంద్ర సంఘం సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసామని ఆంధ్ర ప్రదేశ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమ యూనియన్ నాయకులను అభినందిస్తూ ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడాలని సూచించారని అన్నారు. ప్రభుత్వపరంగా రావాల్సిన అన్నింటిని ఉద్యోగులకు అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమకు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు ఎన్. చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి కె. సుబ్బనారాయణ తో పాటు పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే నిండు గిరిజనుడు ప్రాణాలు బలి

**తక్షణం స్పందించి ఉంటే ప్రాణాలు నిలిచేవి**

**మృతుని కుటుంబాలకు 10 లక్షలు నష్టపరహారం చెల్లించాలి**

**మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి**



గుమ్మలక్ష్మీపురం, జనవరి 2, (మేజర్ న్యూస్) :గుమ్మలక్ష్మీపురం మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన కందికొత్తల పండుగలో నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే నిండు గిరిజనుని ప్రాణాలు బలయిందని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి ధ్వజమెత్తారు. వేడి సాంబార్లో పడి చికిత్స పొందుతూ మృతి చెందిన మండలంలోని చెముడు గూడ గ్రామానికి చెందిన నిర్మల రమేష్ కుటుంబ సభ్యులను అలాగే తాడికొండ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన తోయక ప్రకాష్ కుటుంబాలను వారి స్వగ్రామాలకు గురువారం వెళ్లే పరామర్శించారు. అనంతరం ఆమె వారు మృతి చెందడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా నిర్మల రమేష్ కుటుంబానికి 50వేల రూపాయలను అందజేశారు. అనంతరం ఆమె గుమ్మలక్ష్మీపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, డిసెంబర్ 29న గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన కందికొత్తల ఉత్సవాల్లో పాల్గొన్న నిమ్మల రమేష్ అనే యువకుడు వేడి సాంబార్లో పడి తీవ్రంగా గాయపడ్డాడని, రమేష్ చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని అన్నారు. కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్న కందికొత్తల ఉత్సవాల్లో గిరిజన యువకుడు రమేష్ కాలిన గాయాలతో సమీపంలో ఉన్న భద్రగిరి ఆసుపత్రిలో సుమారు గంటపాటు చావు బ్రతుకుల్లో ఉన్నప్పటికీ ఒక గిరిజన ఎమ్మెల్యేగా సాటి గిరిజనుడి ఆరోగ్యం ఎలా ఉందో పరామర్శించి మెరుగైన వైద్య సేవలకు సిఫార్సు చేయకపోవడం బాధాకరమన్నారు. రమేష్ ను పార్వతీపురం జిల్లా ఆస్పత్రిలో ఉంచినప్పటికీ ఎంక్వయిరీకి న్యాయమూర్తి వచ్చేంతవరకు ఐసీయూలో ఉంచి, న్యాయమూర్తి వెళ్లిన అనంతరం జనరల్ వార్డ్ లోకి మార్చేసారని, అలాగే విజయనగరం ఆసుత్రిలో కూడా రమేష్ కు సరైన వైద్యం అందలేదని, రమేష్ కు సరైన సమయంలో మంచి వైద్యాన్ని అందించినట్లు అయితే బతికి ఉండేవాడని కుటుంబాలు కన్నీటి పర్యంతమయ్యారని అన్నారు. రమేష్ కు గర్భవతి అయిన భార్యతో పాటు, ఇద్దరు పిల్లలు, ముసలి తల్లిదండ్రులు ఉన్నారని, ఈ మేరకు రమేష్ మృతికి బాధ్యత వహించి పది లక్షల ఎక్స్గ్రేషియో ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు కనీస వైద్యం అందడం లేదని మందులు కూడా లేకపోవడం గమనార్హం అని అన్నారు. 7 నెలలో పదిమంది గిరిజన విద్యార్థులు మృతి: కూటమి ప్రభుత్వం ఏడు నెలల కాలంలో కురుపమ నియోజకవర్గానికి చెందిన పదిమంది గిరిజన విద్యార్థుల మృతి చెందారని స్థానిక ఎమ్మెల్యే అధికారులు ఏం జరిగిందో తీసుకున్నారో చెప్పాలని అన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఒక విద్యార్థి చనిపోగా తమ ప్రభుత్వం 5 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించిందని, అప్పట్లో టిడిపి ఇన్చార్జిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్వరి నిండు ప్రాణానికి ఐదు లక్షలేనా అని,కనీసం 40 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఇంతమంది గిరిజన విద్యార్థులు మృతి చెందిన ఎంత చెల్లించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే. దీనమయ్య, వైస్ ఎంపీపీ నిమ్మక లక్ష్మణరావు, వైసీపీ నాయకులు గిరిబాబు, ఎన్.గోపాల్, వహీద్ ఖాన్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు గౌరీ శంకర్రావు పలువురు సర్పంచ్లు పాల్గొన్నారు.

# సముద్ర తీరంలో రక్షణ గోడ నిర్మించండి

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, జనవరి 02, మేజర్ న్యూస్ : భీమిలి సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతుందని కోతను నివారించుటకు తీరం వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరుతూ జీవిఎంసీ కమీషనర్ కి మరియు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులను భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు. భీమిలి సందర్శనకు వచ్చిన కమీషనర్, ఎమ్మెల్యే గంటాను రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండ కలసి 3వ వార్డులో ఉన్న పెండింగ్ పనులపై వివరించారు. మహాత్మా గాంధీ కళ్యాణ మండపం శిదిలావస్థకు చేరుకుందని దానిని పూర్తిగా తొలగించి నూతనంగా నిర్మించాలని కోరారు. భీమిలి ప్రజలకు శుభకార్యక్రమాలు చేసుకొనుటకు ఎక్కడా కళ్యాణ మండపాలు లేవని అన్నారు. ఉన్నది శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. అదేవిధంగా ఏన్టీఆర్ మినీ స్టేడియంలో సరైన వసతులు లేని కారణంగా క్రీడాకారులు చాలావరకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మంచినీటి సౌకర్యం, వాకింగ్ ట్రాక్, డ్రెస్సింగ్ రూమ్స్, లైటింగ్స్ వంటివాటిని ఏర్పాటు చేయవలసి ఉందని అన్నారు. కొన్ని గ్రామాల్లో సామాజిక భవనాలు, సిసి రోడ్లు మరియు కాలువలు వేయవలసిందిగా కోరారు. స్థానిక ప్రజలకు అవసరమైన ఈ పనులకు ప్రతిపాదనలు పంపించి చేయించవలసినదిగా గంటా నూకరాజు విజ్ఞప్తి చేసారు.

# పల్లె నిద్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

సీతానగరం, జనవరి 2, (మేజర్ న్యూస్) : సీతానగరం మండలం జోగింపేట కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సు సందర్శించిపల్లెనిద్ర కార్యక్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల భోజన శాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విద్య, ఆరోగ్యం పై అత్యంత శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. బలవర్ధక నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. విద్యా బోధనపై విద్యార్థుల నుండి ఆరా తీశారు. కొంత మంది విద్యార్థులు ఐఐటి కి ప్రిపేర్ అవుతున్నామని తెలపడంతో సంతోషాన్ని వ్యక్త పరిచారు. మంచి ర్యాంక్ తో ఉత్తీర్ణత చెంది ర్యాంక్ బోర్డులో పేర్లు ఉండేలా శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టు పై ఉన్న పట్టును ప్రశ్నలు వేసి పరిజ్ఞానాన్ని పరీక్షించారు. విద్యార్థుల నుంచి సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.





మోడల్ టెస్ట్ లు నిర్వహించాలని ఆదేశించారు. నీట్ ఎంట్రెన్స్ లో ర్యాంకులు సాధించే విధంగా మంచి ఫ్యాకల్టి లను నియమించి అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. లాంగ్ టర్మ్ కోచింగ్ లు అందిస్తే విద్యార్థులు తప్పకుండా మెడిసిన్ సీట్లు సాధించే సత్తా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల లక్ష్యాలను దృఢ సంకల్పంతో సాధన చేసి విజయతీరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉన్నత ఆశయాలు నెరవేరేవరకు లక్ష్యాలన్నది ప్రతి దినము ఏర్పాటు చేసుకోవాలని ఉద్బోధించారు. అనంతరం ఆర్ ఓ ప్లాంట్ రన్నింగ్ వాటర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసన్న కుమార్, మండల విద్యా అధికారులు సూర్యదేవుడు, ఎం. వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు ధర్మరాజు, హాస్టల్ వార్డెన్ జి.టి. నాయుడు, సబ్జెక్టు టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

**-జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 2, మేజర్ న్యూస్:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు



కార్యాలయంలో జిల్లా అదికారులతో నిర్వహించిన సమావేశంలో అమె మాట్లాడుతూ జనవరి 8వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అచ్చుతాపురం, నక్కపల్లిలలో శంఖుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో నిర్వహించే బహిరంగసభ నుండి వర్చువల్ గాని నిర్వహిస్తారని, ఇక్కడి ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తారని తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అచ్చుతాపురంలో అనకాపల్లి, రెవిన్యూడివిజినల్ అదికారి షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ లకు వర్చువల్ ఏర్పాట్లు బాధ్యతలు అప్పగించారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అదికారులకు అప్పగించి, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని తెలిపారు.

# డ్రాపవుట్స్ పిల్లలు గుర్తించండి

**- ఎం ఈ ఓ: వన్, టు.**

కే కోటపాడు జనవరి 2 (మేజర్ న్యూస్ ): అనకాపల్లి జిల్లా,కె కోటపాడు మండలంలో గల ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్కూల్ కమిటీ మేనేజ్మెంట్ చైర్మన్ లకు ఒకరోజు



శిక్షణ కార్యక్రమము మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశామని మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, ప్రసాద్ లు అన్నారు .స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మరియు చైర్మన్ ల విధులు బాధ్యతలు వివరించడం జరిగింది. పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థులను గుర్తించి ప్రతిరోజు పాఠశాలకు హాజరు ఉన్నట్లు చూచుట డ్రాపవుట్స్ గుర్తించి పాఠశాలలో జాయిన్ చేయుట ఎస్ఎంసి మీటింగ్స్ నిర్వహించుట పాఠశాల అభివృద్ధికి కావలసిన చర్యలు తీసుకొనుట ఎండిఎం పర్యవేక్షణ టాయిలెట్ నిర్వహణ బాలల హక్కులు పరిరక్షణ పాఠశాల ఆస్తుల కాపాడుట మొదలు అంశముల గూర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 కే సత్యనారాయణ ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ వివిధ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆర్పీలుగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు కె శ్రీనివాస్ బి శ్రీరామ్ వ్యవహరించారు. అన్ని పాఠశాల నుంచి హెచ్ఎంలు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో రెండు వర్గాల టిడిపి పోరు

**- రోడ్ ఎక్కిన టిడిపి నాయకులు**



ఆరిలోవ, జనవరి 02 (మేజర్ న్యూస్): జీవీఎంసీ, పదో వార్డు లో రెండు వర్గాల లో టిడిపి పోరు కొంతకాలంగా జరుగుతుంది. వార్డులో అభివృద్ధి కి కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి దృష్టి సారించకపోవడంతో అవార్డు టిడిపి సీనియర్ నాయకులు, టిడిపి వార్డు మహిళా అధ్యక్షురాలు రమణి నిలదీయడంతో కార్పొరేటర్ భర్త రాజశేఖర్ మధ్య ఘర్షణ నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ బలోపేతానికి అహర్నిషలు కృషి చేస్తుంటే వార్డు లో మాత్రం పార్టీ పరువు తీసేస్తున్నారు. కార్పొరేటర్ గా గెలిచి నాలుగు సంవత్సరాలు అవుతున్న అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికుల సైతం ఎదురు తిరిగే పరిస్థితి అవార్డులో నెలకొంది. పార్టీ పరువు తీస్తున్న వారిపై దృష్టి ఎమ్మెల్యే దృష్టి సాధించాలని స్థానికులు కోరారు.

# విద్యార్థులకు మెనూ తప్పనిసరి



పార్వతిపురం రూరల్ జనవరి 2 ( మేజర్ న్యూస్): ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందాలని ఈ విషయంలో ఎవరూ కూడా అవకతవకలకు పాల్పడకూడదని ప్రత్యేక అధికారి అన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల ప్రకారం గురువారం ప్రత్యేక అధికారి మండలంలోని డోకి సెల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న భోజనము తదితర వాటిపై నేరుగా పరిశీలించారు. అయితే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ ఉపయోగించుకునేందుకు మరుగుదొడ్లు స్నానపు గదులు పూర్తిస్థాయిలో లేకపోవడంతో విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ప్రత్యేక అధికారి తెలిపారు. అనంతరం విద్యార్థులు పాఠశాల సిబ్బందితో కలిసి భోజనం పూర్తి చేసి రాత్రి బస కు ఉపక్రమించారు. ఆయనతోపాటు వార్డెన్ రమేష్ హెచ్ ఎమ్ సిబ్బంది ఉన్నారు.